# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక
నిజం మా నైజం


పంచాంగం - 22 సెప్టెంబర్ 2026 - మంగళవారం

శ్రీ పరాభవ నామ సంవత్సరం
దక్షిణాయనం - వర్ష ఋతువు
భాద్రపద మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:08
సూర్యాస్తమయం - సా. 6:09
తిథి - ఏకాదశి రా. 9:39 వరకు
తరువాత ద్వాదశి
సంస్కృత వారం - భౌమ వాసరః
నక్షత్రం - ఉత్తరాషాఢ ఉ. 6:58 వరకు తరువాత శ్రవణ
యోగం - అతిగండ సా. 4:23 వరకు
కరణం - వనిజ ఉ. 8:54 వరకు, వనిజ ఉ. 8:54 వరకు
వర్జ్యం - ఉ. 11:26 నుండి మ. 1:10 వరకు
దుర్ముహూర్తం - ఉ. 8:32 నుండి ఉ. 9:20 వరకు, రా. 10:57 నుండి రా. 11:45 వరకు
రాహుకాలం - మ. 3:08 నుండి సా. 4:39 వరకు
యమగండం - ఉ. 9:08 నుండి ఉ. 10:38 వరకు
గుళికాకాలం - మ. 12:08 నుండి మ. 1:38 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:32 నుండి తె. 5:20 వరకు
అమృత ఘడియలు - రా. 10:00 నుండి రా. 11:44 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:44 నుండి మ. 12:32 వరకు


సంపుటి: 4 సంచిక: 60 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్రప్రదేశ్ మంగళవారం, సెప్టెంబర్ 22 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## తెలంగాణ మలిదశ ఉద్యమంలో
# కీలక పాత్ర

- లింగాల కేదారి, పుష్పలత సేవలు మరువలేనివి
- వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన లింగాల కేదారి, ఆయన భార్య పుష్పలత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో లింగాల కేదారి, పుష్పలత అంకితభావంతో అందించిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. కేదారి దంపతులు ఒక సాధారణ హోటల్ నడుపుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, వృథా చేయకూడదని అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల ఎంతో బాధ్యతగా నడుచుకున్నారు. ఉద్యమ సమయంలో వీరు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు. హనుమకొండలోని శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత 2026 సెప్టెంబర్ 10న విషాదకర సంఘటనలో మరణించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నుంచి సీఎం ఓఎస్డీ రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. మంజూరైన ఆర్థిక సాయాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. **మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షల సాయం**తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ మిగతా2లో...



## పార్టీ శ్రేణుల అణచి వేతకు
# రాష్ట్ర సర్కారు కుట్ర

- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం
- మేం తప్పులు చేస్తే చర్యలు తీసుకోవచ్చు
- సిరిసిల్లలో 8 వేల ఎకరాలు? కబ్జా చేసిందెవరు? : బీఆర్ఎస్ నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన
- జూరాలలో నీళ్లున్నా ఎందుకు విడుదల చేయటం లేదు?
- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం : నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** జూరాల ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. జూరాల ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వరద జలాలపై కట్టిన ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం నీరు తీసుకెళ్తుంటే ఇక్కడ నికర జలాలపై నిర్మించిన ప్రాజెక్టుల కింద కూడా నీరు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ ఏడాది వచ్చిన 248 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణ మిగతా2లో...

## 'దానం' పిటిషన్ విచారణకు అనుమతి


### - రేపు సుప్రీంకోర్టులో విచారణ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 :** దానం నాగేందర్ పిటిషన్ విచారణకు అత్యున్నత న్యాయస్థానం అనుమతించింది. తెలంగాణ హైకోర్టు అనర్హత ఆదేశాల నేపథ్యంలో ఉప ఎన్నిక నోటిఫికేషన్‌పై ఆందోళనగా ఉందని దానం నాగేందర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గి సుప్రీంకోర్టుకు నివేదించారు. అందువల్ల ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. పార్టీ ఫిరాయించారన్న కారణంతో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పును ఈనెల 19న దానం నాగేందర్ సుప్రీంకోర్టులో మిగతా2లో...

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు
# హైకోర్టు నోటీసులు

### - స్పీకర్‌ను దూషించారన్న ఆరోపణల కేసులో..



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను దూషించారన్న ఆరోపణలతో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, నవీన్ కుమార్‌రెడ్డిలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రిమాండ్‌ను తిరస్కరిస్తూ ఈనెల ఎనిమిదిన కింది కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మధుసూదన్ రావు సోమవారం విచారించారు. పీపీ వాదిస్తూ స్పీకర్ కులం తెలిసేలా కావాలనే అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలను రిమాండ్‌కు పంపేందుకు మెజిస్ట్రేట్ నిరాకరించడం చట్ట వ్యతిరేకమన్నారు. పలువురు సాక్షుల వాంగ్మూలాలతోపాటు మిగతా2లో...

## కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు : జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా2లో...

## ప్రతి గ్రామపంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రి సీతక్క ఈరోజు (సోమవారం) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో తీవ్రత అందరికీ తెలుసునని.. ఈ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. **రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నాం..** అక్టోబర్ 2వ తేదీన మిగతా2లో...



## జూరాల వద్ద హైటెన్షన్

- సాగునీటి కోసం రైతుల ఆందోళన
- ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం యత్నం, అరెస్ట్
- ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్
- డ్యాం చుట్టూ పోలీస్ పహారా
- గులాబీ నేతలు వర్సెస్ పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట
- రైతుల నిరసనకు మద్దతుగా బీఆర్ఎస్ ధర్నా, హౌస్ అరెస్టులు

**ఆత్మకూరు, సెప్టెంబర్ 21 :** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపుతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. జూరాల డ్యాం ముట్టడికి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావడంతో ప్రాజెక్టు వద్ద హైటెన్షన్ నెలకొంది. రైతుల ఆందోళనకు మద్దతుగా జూరాల డ్యాంపై ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునివ్వడంతో పోలీసులు మిగతా2లో...

## సోనియా గాంధీకి
# ఢిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- గతంలో దీనిపై దర్యాప్తును తిరస్కరించిన మేజిస్ట్రియల్ కోర్టు
- తాజాగా దాన్ని కొట్టివేస్తూ ఆదేశాలు



2లో

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 21** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్ ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందేందుకు మూడేండ్ల ముందే సోనియా గాంధీ పేరును ఓటర్ల జాబితాలో చేర్చారన్న ఆరోపణపై విచారణకు నిరాకరిస్తూ గతంలో మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌ను అనుమతించింది. ఈ పిటిషన్ను తిరిగి విచారణ చేపట్టాలంటూ ఢిల్లీ కోర్టు సోమ వారం ఆదేశించింది. మేజిస్ట్రేట్ ఉత్తర్వును సరైన వివరణ లేనిదిగా పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే దానిని కొట్టివే శారు. రౌస్ అవెన్యూ కోర్టుల సెంట్రల్ ఢిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్ను దాఖలు చేశారు."భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 175(3)ను పాటిం చకపోవడం, ముఖ్యంగా సంబంధిత పోలీస్ అధికారి వాదనలు వినకపోవడం, సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి స్టేటస్ రిపోర్ట్ తెప్పిం చకపోవడం వంటి కారణాల వల్ల సదరు ఉత్తర్వు లో చట్టపరంగా స్పష్టమైన లోపం ఉంది. చట్టం ప్రకారం ఉన్న రెండు మార్గాలను అంటే ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా ప్రత్యా మ్నాయంగా బీఎన్ఎస్ఎస్ కింద విచారణ జరపడం వంటి అంశాలను మేజిస్ట్రేట్ పరిగణ నలోకి తీసుకోనందున ఆ ఉత్తర్వులో ఎటువంటి వివరణా లేదని స్పష్టమవుతోంది." అని న్యాయమూర్తి అన్నారు.

# పార్టీ శ్రేణుల అణచి వేతకు రాష్ట్ర సర్కారు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

కేవలం 28 టీఎంసీలు మాత్రమే వాడిందని వివరించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు రైతులకు మొదటి శత్రువులా తయారయ్యారని అన్నారు. ఎల్‌నినో తరహాలో ఎల్ కాంగో వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. రైతుల కోసం వెళ్లిన బీఆర్ఎస్ నేతలను దుర్మార్గంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో భయటపెట్టలేరని అన్నారు. జూరాల కింద ఒక్క ఎకరం పంట ఎండినా కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడతామనీ, ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాలు కాకుండా రైతుల ప్రయోజనాలు ముఖ్యం కావాలని సూచించారు. రైతుల విషయంలో రాజకీయం చేయొద్దని కోరారు. కన్నేపల్లి, నార్లాపూర్ పంపులను వెంటనే ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి పది టీఎంసీల నీరు తీసుకొచ్చి పంటలను కాపాడాలని చెప్పారు. తాము ఏమైనా తప్పులు చేసి ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు అయినా తీసుకోవచ్చని అన్నారు. డ్రామాలు తగవనీ, భూముల వద్దకు వెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు.ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని సవాల్ చేస్తే ఇప్పటి వరకు కనీసం స్పందన లేదని అన్నారు. సిరిసిల్ల వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చెప్తారని ప్రశ్నించారు. నేతన్నల ఆత్మహత్యలు, రైతుబంధు ఎగ్గొట్టింది వివరిస్తారా?అని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో చేసిన అభివృద్ధిని చూసి కొడంగల్‌లో అమలు చేసేందుకు వస్తున్నారేమోనని అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు సిరిసిల్లలో ఎనిమిది వేల ఎకరాల భూమిని ఎవరు కబ్జా చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తప్పుడు ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలనూ మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజన్న దర్శనం చేసుకుని పాప ప్రక్షాళన చేసుకోవాలని సూచించారు.

**పలువురి చేరిక**

తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం జాఫర్ ఘడ్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక బీఆర్ఎస్ నేతలు యాస జితేందర్ రెడ్డి, తాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, యాస సందీప్ రెడ్డి, చిడిమిల్ల మధు రెడ్డి పాల్గొన్నారు.

# 'దానం' పిటిషన్ విచారణకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

సవాల్ చేశారు. ఈ అనర్హత పిటిషన్‌పై విచారణ జరపాలని దానం నాగేందర్ తరపు ముకుల్ రోహిత్గి సోమవారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ముందు ప్రస్తావించారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను తిరస్కరించగా, తెలంగాణ హైకోర్టు విచారించి అనర్హతా వేటు వేసిందని వివరించారు. ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని అందువల్ల అత్యవసరంగా విచారించాలని కోరారు. 'రేపటి విచారణ జాబితాలో అత్యవసరంగా విచారించాలని కోరుతున్నాను. గత శుక్రవారం తెలంగాణ హైకోర్టు దానం నాగేందర్ ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది. ఇదే విషయంలో దానం నాగేందర్ పై పార్టీ ఫిరాయింపుల పిటిషన్‌ను స్పీకర్ తిరస్కరించారు. దానం నాగేందర్ తన పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నారు. కానీ.. పార్టీతో సంబంధం లేని వ్యక్తి (బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్) ఈ పిటిషన్ ను వేశారు' అని ధర్మాసనానికి నివేదించారు. ఇది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లోని అనర్హతకు సంబంధించినదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం, స్పీకర్ ఖైరతాబాద్ ఖాళీ అని నోటిఫై చేస్తే ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసే ఆస్కారం ఉందన్నారు. అందువల్ల పిటిషన్‌ను నేడు (మంగళవారం) విచారణ చేపట్టాలని కోరారు. ప్రతివాదుల తరపు న్యాయవాదులు కూడా కోర్టు హాల్‌లోనే ఉన్నారని నివేదించారు. దీనిపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి తరపు సీనియర్ న్యాయవాది మహేశ్ జఠ్మలాని స్పందిస్తూ, రేపు (బుధవారం) ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. అన్ని వైపుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని తెలిపింది. అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న తాను 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినందుకు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని పేరా 2(1)(ఎ) రెడ్ విత్ ఆర్టికల్ 191(2)కింద తనను హైకోర్టు అనర్హుడిగా ప్రకటిం చడాన్ని ఆయన తప్పుబట్టారు. ఎమ్మెల్యే అనర్హత విష యంలో స్పీకర్ తీసుకొనే నిర్ణయా లను న్యాయ స్థానా లుసమీక్షించడానికి వీలులేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ఉద్యోగ సంఘాల చర్చల్లో ప్రతిష్టంభన

## సీఎస్‌తో ఉద్యోగ సంఘాల భేటీ

## ప్రధాన డిమాండ్లు ప్రస్తావించిన సంఘాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** రాష్ట్ర ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాల చర్చలు వాయిదా పడ్డాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందుబాటులో లేకపోవడంతో మంగళవారం సాయంత్రం 6 గంటలకు సమావేశమవుదామని ఉద్యోగ సంఘాల నాయకులకు సీఎస్ సంజయ్ జాజు వెల్లడించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన ప్రధాన డిమాండ్లు ఆర్థికపరమైన అంశాలు కావటంతో భట్టి విక్రమార్కతో చర్చించాలని ఇరువురు భావిస్తున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎస్ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. ప్రధానంగా నాలుగు డిమాండ్లపై వారు చర్చించారు. సమావేశం ప్రారంభం కాగానే తొలుత నూతన ఉద్యోగ ఆరోగ్య పథకంపై చర్చించారు. దాదాపు ఒక గంటపాటు అదే అంశంపై చర్చించడంతో ఉద్యోగ సంఘాల నేతలు మిగిలిన అంశాలను కూడా చర్చించాలని కోరారు. పీఆర్సీని అమలు చేయాలనీ, పెండింగ్ ఉన్న డీఏల మంజూరు, ఉద్యోగులకు, పెన్షనర్లకు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు ప్రతి నెల రూ.2,000 కోట్లు కేటాయించడం, అందులో 50 శాతం ఉద్యోగులకు, 50 శాతం పెన్షనర్లకు చెల్లించాలని నేతలు కోరారు. అదే విధంగా సీపీఎస్ రద్దు, 2003 డీయస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్లను ముందుకు తెచ్చారు. దీనిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి మరోసారి రాత్రి 7.30 గంటలకు చర్చిద్దామని సీఎస్ కోరారు. దీంతో ఉద్యోగ సంఘాల నేతలు మరోసారి సమావేశానికి సిద్ధమవగా, డిప్యూటీ సీఎం అందుబాటులో లేని కారణంగా చర్చలను నేటి సాయంత్రం 6 గంటలకు వాయిదా వేసినట్టు సీఎస్ సమాచారాన్ని అందజేశారు. సీఎస్ సమావేశం సందర్భంగా సీపీఎస్ రద్దు విషయంలో ఎనిమిది అధికారులతో కమిటీ వేయనున్నట్టు సూత్రప్రాయంగా వెల్లడించినట్టు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. నెలాఖరు లోగా పీఆర్సీ రిపోర్ట్ ను తెప్పించుకుంటానని సీఎస్ వెల్లడించారని తెలిపారు. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీజీవోస్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, పీఆర్టీయూ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, టీఎన్జీవో, టీజీవో ప్రధాన కార్యదర్శులు ముజీబ్, బి.శ్యాం, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు మధుసూదన్ రెడ్డి, కృష్ణమూర్తి, కస్తూరి వెంకటేశ్వర్లు, సోమయ్య, పి.వెంకటరెడ్డి, అబ్దుల్లా, కటకం రమేశ్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

# బీమా రంగంలోనూ యూపీఐ

## - పబ్లిక్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రీకి ఐఆర్‌డీఏఐ కసరత్తు




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 21 :** భారత బీమా రంగంలో సమూల మార్పులు తెచ్చేందుకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) ప్రయత్నాలు ముమ్మరం చేసింది. డిజిటల్ పేమెంట్స్ రంగంలో యుపిఐ సంచలనం సృష్టించినట్లే.. బీమా రంగంలోనూ పారదర్శకతను పెంచేందుకు ప్రతిపాదిత పబ్లిక్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రీ (పీఐఆర్) తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఐఆర్‌డీఏఐ ఇటీవల ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. పాలసీదారులకు అన్ని బీమా వివరాలు ఒకే చోట లభించడం, సులభంగా కేవైసీ పూర్తి చేయడం, క్లెయిమ్ చరిత్ర అందుబాటులోకి రావడం వంటి ప్రయోజనాలు ఈ వ్యవస్థ ద్వారా చేకూరుతాయి. జీ-20 డీపీఐ మార్గదర్శకాల ఆధారంగా రూపొందిస్తున్న ఈ ఫెడరేటెడ్ ఆర్కిటెక్చర్ విధానం వల్ల డేటా భద్రతకు ఎటువంటి భంగం కలగకుండా పాలసీదారులకు, బీమా సంస్థలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ వ్యవస్థ ద్వారా సమాచారమంతా ఒకే చోట కేంద్రీకృతం కాకుండా డేటా ఎక్కడ సేకరించబడిందో అక్కడే సురక్షితంగా ఉండేలా ఫెడరేటెడ్ ఆర్కిటెక్చర్‌ను అవలంబిస్తున్నారు. దీని ద్వారా పాలసీదారులకు జీవిత, ఆరోగ్య, మోటార్ , ఆస్తి బీమాలకు సంబంధించిన అన్ని పాలసీల వివరాలు ఒకే చోట కనిపిస్తాయి. నామినీలు, రెన్యూవల్స్, క్లెయిమ్‌లు సులభంగా పర్యవేక్షించవచ్చు. పాలసీల మార్పిడి (పోర్టబిలిటీ) మరింత సులభమవుతుంది. బీమా కంపెనీలకు పాలసీలు, క్లెయిమ్ చరిత్ర పారదర్శకంగా లభించడం వల్ల అండర్‌రైటింగ్ ఖచ్చితత్వం పెరుగుతుంది. మోసాలను అరికట్టడానికి వీలవుతుందని ఐఆర్‌డిఏఐ వర్గాలు భావిస్తున్నాయి. బ్యాంకులు, ప్రభుత్వాలకు కూడా వెరిఫైడ్ కవరేజ్ డేటా అందుబాటులోకి రావడం వల్ల రుణాల మంజూరు, సంక్షేమ పథకాల అమలు మరింత సులభమవుతుంది.ప్రస్తుతం బీమా రంగంలో పాలసీదారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒకే వ్యక్తి వివిధ బీమా సంస్థల నుంచి పాలసీలు తీసుకున్నప్పటికీ ప్రతిసారీ కేవైసీ ప్రక్రియను విడివిడిగా పూర్తి చేయాల్సి వస్తోంది. అలాగే, క్లెయిమ్ చరిత్ర అందుబాటులో లేకపోవడం వల్ల అండర్‌రైటింగ్‌లో ఇబ్బందులు తలెత్తుతు న్నాయి.అంతేకాకుండా వినియోగదారులు తమకు నచ్చిన బీమా పాలసీని సులభంగా పోల్చుకునే అవకాశం లేక, ఏజెంట్లు చెప్పే మాటల మీదే ఆధారపడాల్సి వస్తోంది. ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు వీలుగా ఇన్సూరెన్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరోను పూర్తిగా ఐఆర్‌డీఏఐ యాజమాన్యంలోని లాభాపేక్ష లేని సంస్థగా పునర్వ్యవస్థీకరించాలని ప్రతిపాదించారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో అదృశ్యమైన మండల రాజు కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన మండల సమ్మిరెడ్డి కుమారుడు మండల రాజు (34) 2013 జూన్ 20న ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యారు.ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విజ్ఞప్తి మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ ఉద్యమంలో మండల రాజు చురుకుగా పాల్గొన్నారని, ఈ క్రమంలో ఆయన అరెస్టై చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించబడ్డారని, ఆ తర్వాత కాలంలో అదృశ్యమయ్యారని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. మండల రాజు తన వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడని, ప్రస్తుతం వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రోజువారీ జీవనోపాధికి ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కోటా కింద మానవతా దృక్పథంతో ఆయన తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన మండల సమ్మి రెడ్డికి రూ. 5 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

వీడియో ఫుటేజీలను సేకరించి కోర్టుకు సమర్పించినప్పటికీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ప్రత్యేక కోర్టు పరిధిలో ఉన్నందున మెజిస్ట్రేట్ రిమాండ్‌ను తిరస్కరించలేరని చెప్పారు. ఆ ఉత్తర్వులను రద్దు చేసి ఎమ్మెల్సీల రిమాండ్‌కు ఆదేశించాలన్నారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 23వ తేదీకి వాయిదా వేసింది.

# జూరాల వద్ద హైటెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టు చుట్టూ 12 కిలోమీటర్ల పరిధిలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బాసు హనుమంతునాయుడు తదితరులను పోలీసులు తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేశారు. పాలమూరు జిల్లాలో సాగునీటి కోసం రెండు రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. జూరాల ఆయకట్టులో పొలాలు ఎండిపోవడంతో శనివారం రైతులే స్వయంగా ఎడమ కాలువ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. దీంతో అధికారులు అర్ధరాత్రి తిరిగి గేట్లు మూసివేశారు. ఈ నేపథ్యంలో జూరాల ఆయకట్టు రైతులకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జూరాల ప్రాజెక్టు ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జూరాలకు బయలుదేరారు. నందిమల్ల వద్ద పోలీసులు ఆయనను అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించారు. దీంతో రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని నిరసన తెలిపేందుకు రైతులతో కలిసి వెళ్లడం నేరమా అంటూ చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. రైతులు, బీఆర్ఎస్ శ్రేణుల్ని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడ కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది.

# ప్రతి గ్రామపంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

గ్రామసభలు నిర్వహించి యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలను ప్రవేశపెట్టాలని మంత్రి సీతక్క మార్గనిర్దేశం చేశారు. ఆయా గ్రామాల వారీగా అవసరాలు, నిధుల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యం క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది పంచాయతీలకు వచ్చే అన్ని నిధులపై గ్రామసభల్లో చర్చించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పనులు అడిగిన వారందరికీ కల్పించాలని సూచించారు.**ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలి..** ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జలసిరి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లాల వారీగా మానిటరింగ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు జిల్లాల్లో అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. ఈ సమావేశాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో పర్యటించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు : జూపల్లి కృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు.రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## వార్డు కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్ సెప్టెంబర్ 22 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా సోమవారం మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బాలానగర్ డివిజన్‌లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న పనితీరును పరిశీలించి, వారితో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ప్రక్రియను సజావుగా కొనసాగించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తమకు సంబంధించిన అవసరమైన ధ్రువపత్రాలు, పత్రాలను సిద్ధంగా ఉంచుకుని బీఎల్ఓలకు సమర్పించాలని ఆవుల రవీందర్ రెడ్డి సూచించారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని పేర్కొంటూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలందరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రజలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**- సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ పిలుపు**



**బాలానగర్ సెప్టెంబర్ 22 ( పీపుల్స్ న్యూస్)** తెలంగాణ ఉద్యమ యోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 41వ వర్ధంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి మండలం శ్రీశ్రీనగర్‌లో సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. బాపూజీ చూపిన మార్గంలో పయనిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం, బీసీల హక్కుల సాధన, ప్రజా సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషిని ఎప్పటికీ మరువలేమని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కే. మనోచారి, గంగన్న, రంగీలా తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు.

## 8 రోజులుగా బాలుడి ఆచూకీ కోసం గాలింపు

**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)**



ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని జీఎంఆర్ కాలనీ, ఖాజీపల్లికి చెందిన 10 ఏళ్ల బాలుడు అన్మోల్ అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు. బాలుడి తల్లి రింకు దేవి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. రింకు దేవి తన కుమారుడితో కలిసి జీఎంఆర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆమె పనికి వెళ్లిన సమయంలో బాలుడు ఇంట్లో ఒంటరిగా ఉండేవాడు. బాలుడు మానసికంగా అస్థిరంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గతంలోనూ రెండుసార్లు ఇంటి నుంచి వెళ్లిపోయి కొంతసేపటి తర్వాత తిరిగి వచ్చినట్లు పేర్కొన్నారు. అయితే ఈసారి బాలుడు ఇంటి నుంచి వెళ్లిపోయి ఎనిమిది రోజులైనా తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. బాలుడి వివరాలు: అన్మోల్, వయస్సు 10 సంవత్సరాలు. చివరిసారిగా జీఎంఆర్ కాలనీ, ఖాజీపల్లిలో కనిపించాడు. ఆ సమయంలో తెల్లటి చొక్కా, షార్ట్ ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు లేదా బాలుడిని గుర్తించిన వారు వెంటనే ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# పట్టణ నడిబొడ్డున .. భారీ వృక్షం నరికివేత !

- అంగన్వాడి ఉద్యోగి అరాచకం
- ప్రధాన రహదారి పక్కనే అధికారుల అనుమతులు లేకుండానే ?
- అద్దె వివాదమే కారణమా ?.. కౌన్సిలర్ అండదండలపై ఆరోపణలు



**టుడే తెలంగాణ న్యూస్ (సూర్యాపేట)**
సూర్యాపేట పట్టణంలోని 14వ వార్డులో పంజాబ్ నేషనల్ బ్యాంకు ఎదురుగా రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షాన్ని ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా అంగన్వాడి ఉద్యోగి నరికివేశారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. ఇంటి యజమాని, అక్కడ వ్యాపారం నిర్వహిస్తున్న వ్యక్తికి మధ్య నెలకొన్న అద్దె వివాదం నేపథ్యంలోనే ఈ వృక్షాన్ని అంగన్వాడీ ఉద్యోగి నరికివేశారని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో 14వ వార్డు కౌన్సిలర్ అండదండలు ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

### నెలసరి అద్దె .. వివాదానికి బీజం

షాప్ ముందు ఉన్న చెట్టు కింద స్థలాన్ని నెలకు కొంత పైసలకు అంగన్వాడి ఉద్యోగి అద్దెకు ఇచ్చినట్లు సమాచారం. అయితే ఎక్కువ అద్దె చెల్లిస్తానంటూ మరో వ్యక్తి ముందుకు రావడంతో ప్రస్తుత వ్యాపారిని ఖాళీ చేయాలని ఇంటి యజమాని కోరినట్లు తెలుస్తోంది. అగ్రిమెంట్ ఉన్నందున ఖాళీ చేసే ప్రసక్తే లేదని వ్యాపారితేల్చి చెప్పడంతో వివాదం తలెత్తినట్లు స్థానికులు చెబుతున్నారు.

### వ్యాపారం సాగకుండా చెట్టు నరికివేత ?

అంగన్వాడి ఉద్యోగి ఆగ్రహంతో ఆదివారం వ్యాపారం నిర్వహించకుండా ఇబ్బంది కలిగించాలనే ఉద్దేశంతోనే ప్రధాన రహదారి పక్కనున్న భారీ వృక్షాన్ని నరికివేశారనే ఆరోపణలు వస్తున్నాయి. పక్కనే ఉన్న దుకాణదారులు చూస్తుండగానే చెట్టును నరికివేశారని స్థానికులు చెబుతున్నారు.

"అనుమతి ఎవరి నుంచి తీసుకోవాలి?"
చెట్టు నరికివేత సమయంలో సంబంధిత అధికారుల అనుమతి గురించి ప్రశ్నించిన వారికి ధిక్కార ధోరణిలో సమాధానాలు ఇచ్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. "నోటీసు ఎవరు ఇస్తారో చూస్తా" అంటూ ఆ యొక్క ఉద్యోగి ఆమె భర్త సవాల్ చేసినట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో 14వ వార్డు కౌన్సిలర్ అండదండలు పుష్కళంగా ఉన్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

### చట్టం .. చుట్టమేనా ?

ప్రధాన రహదారి పక్కన, పట్టణ నడిబొడ్డున ఉన్న భారీ వృక్షాన్ని నరికివేసిన ఘటనపై అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ చట్టం ప్రకారం చెట్ల నరికివేతకు అనుమతికి అవసరమైన సందర్భాల్లో కారణాలు చూపిస్తూ..ముందస్తు అనుమతి లేకుండా చర్యలకు పాల్పడితే నిబంధనల ప్రకారం జరిమానా, ఇతర చర్యలు ఉండే అవకాశం ఉంది.

### అధికారుల దృష్టికి .. చర్యలు ఎప్పుడో ?

పట్టణ నడిబొడ్డున ప్రధాన రహదారి పక్కనే ఘటన జరగడం.. అదీ భారీ వృక్షం కావడంతో మున్సిపల్, అటవీ శాఖ వృక్షాన్ని నరికి వేసిన బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే విషయాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది. వ్యక్తిగత వివాదాలకు పర్యావరణ సంపదను బలి చేయకుండా చట్టాన్ని అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.

- నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.
- శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (పీపుల్స్ న్యూస్)**
ఈ నెల 23న నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారుల ు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి గుర్తించి న ప్రాంతాలను అధికారులు ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను అంచనా వేసి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బారికేడ్లు, విద్యుద్దీపాలు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడంతోపాటు గజ ఈతగాళ్లు, రక్షణ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో సామర్థ్యానికి మించి ప్రజలు గుమిగూడకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఊరేగింపులు నిర్ణీత మార్గాల్లో, నిర్ణీత సమయాల్లో కొనసాగేలా ఉత్సవ కమిటీలకు ముందస్తు సూచనలు ఇవ్వాలన్నారు.
నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.
విద్యుత్ తీగలు, స్తంభాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకోకుండా విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు రెప్పపాటు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యామ్నాయ విద్యుత్ దీపాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద నీటి పరిస్థితులను నీటిపారుదల, మత్స్య శాఖల అధికారులు పరిశీలించాలని తెలిపారు. నిమజ్జనానికి అనువైన ప్రదేశాలను నిర్ధారించి అవసరమైన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. చిన్నారులు, వృద్ధులు నీటి ప్రదేశాల సమీపానికి వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
ప్రతి నిమజ్జన ప్రాంతంలో వైద్య సిబ్బంది, అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సామగ్రిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పూర్తి సంసిద్ధతతో ఉండాలన్నారు. అన్ని మండలాల్లో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ వారి సహకారంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు,తహసీల్దార్లు, ఎంపిడిఓ శ్రీబ తమ పరిధిలోని నిమజ్జన ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు బాధ్యతాయుతంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని, అత్యవసర సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.
నిమజ్జనం పూర్తయిన వెంటనే వ్యర్థాలను తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని పురపాలక, పంచాయతీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సూచించారు.
లోటుపాట్లకు తావులేకుండా రెవెన్యూ, పోలీసు, పురపాలక, పంచాయతీ, మత్స్య, గనులు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, భూగర్భ జల, రహదారులు భవనాలు, విద్యుత్, నీటిపారుదల శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్‌రావు, ఆర్డీవో కృష్ణవేణి, ములుగు పురపాలక కమిషనర్, జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి, గనులు భూగర్భ శాస్త్ర శాఖ సహాయ సంచాలకుడు, సహాయ కార్మిక అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డీఎస్పీ డీసీఆర్బీ, జిల్లా అగ్నిమాపక అధికారి, భూగర్భ జల శాఖ ఉప సంచాలకుడు, రహదారులు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజినీర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా నీటిపారుదల అధికారి, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, పోలీస్ స్టేషన్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## కథనాలు వచ్చినా ..
# కదలని పంచాయతీరాజ్ శాఖ !

టుడే తెలంగాణ న్యూస్ (పెన్‌పహాడ్)

- **ఫామ్‌హౌస్ దారికి పంచాయతీ నిధులా ?**
- **వరుస ఆరోపణలపై విచారణేదీ ?**
- **రికార్డులు బయటపెట్టేందుకు అధికారులకు ఎందుకింత జాప్యం ?**
- **ప్రజాధనం లెక్క తేల్చాల్సిన బాధ్యత ఎవరిది ?**





**ఒక కథనం వచ్చింది.. మరో కథనం వచ్చింది.. ఫొటోలు కూడా ప్రచురితమయ్యాయి. ఆరోపణలు తీవ్రమైనవే. అయినా సంబంధిత అధికారుల నుంచి ఇప్పటికీ స్పష్టమైన స్పందన కనిపించకపోవడం ధూపహాడ్ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రజాధనం వినియోగంపై ప్రశ్నలు లేవనెత్తితే కనీసం రికార్డులు పరిశీలించి వాస్తవాలు వెల్లడించాల్సిన అధికారులు.. 'చూద్దాం' అన్న ధోరణితో కాలయాపన చేస్తున్నారా? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.**

పెన్‌పహాడ్ మండలం ధూపహాడ్ గ్రామపం చాయతీ పరిధిలో వ్యవసాయ భూమిలోని ఓ వ్యక్తిగత ఫామ్‌హౌస్/డూప్లెక్స్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి పంచాయతీ నిధులు వినియోగించారన్న ఆరోపణలపై ఇప్పటికే పత్రికల్లో వరుస కథనాలు వచ్చాయి. అయితే ఆ రోడ్డు ఏ నిధులతో నిర్మించారు? ఎవరి అనుమతితో పనులు చేపట్టారు? పంచాయతీ తీర్మానం ఉందా? పరిపాలనా, సాంకేతిక అనుమతులు ఉన్నాయా? బిల్లులు ఎలా చెల్లించారు? అన్న ప్రశ్నలకు ఇప్పటికీ అధికారిక సమాధానం వెలువడలేదు.

- **రెండు కథనాలు .. అయినా స్పందనేదీ ?**

ప్రజాధనం దుర్వినియోగమైందన్న ఆరోపణ వచ్చినప్పుడు ఆరోపణ నిజమో కాదో తేల్చాల్సింది విచారణ ద్వారానే. కానీ కథనాలు ప్రచురితమైన తర్వాత కూడా క్షేత్రస్థాయి పరిశీలన జరిగిందా? సంబంధిత రికార్డులు తెప్పించారా? ఎంబుక్, అంచనాలు, బిల్లులు పరిశీలించారా? అన్నదానిపై స్పష్టత లేదు.
వార్త తప్పయితే అధికారికంగా ఖండించవచ్చు. ఆరోపణల్లో వాస్తవం లేకపోతే రికార్డులతో వివరణ ఇవ్వవచ్చు. మరి ఆ రెండూ జరగకపోవడానికి కారణమేంటి? అన్న ప్రశ్నలు గ్రామస్థులు సంధిస్తున్నారు.

- **పంచాయతీ నిధులు .. వ్యక్తిగత ప్రయోజనానికా ?**

గ్రామంలో ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు వంటి మౌలిక వసతుల కోసం నిధులు అవసరం. అలాంటి సమయంలో ఒక వ్యక్తిగత నివాసానికి వెళ్లే రహదారికి పంచాయతీ నిధులు వినియోగించారన్న ఆరోపణ రావడం సాధారణ విషయం కాదని స్థానికులు అంటున్నారు.

- **ఆ రోడ్డు ప్రజా అవసరానికి నిర్మించిందా? లేక వ్యక్తిగత ప్రయోజనానికా?**

ఇదే విషయాన్ని అధికారులు రికార్డుల ఆధారంగా తేల్చాల్సి ఉంది.
తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామపంచాయతీ సమావేశాలు, అభివృద్ధి పనులు, ఆర్థిక నిర్వహణ, రికార్డుల నిర్వహణకు బాధ్యతలు నిర్దేశించబడ్డాయి. మండల స్థాయిలో గ్రామపంచాయతీల పనితీరును పర్యవేక్షించడం, ఖాతాలను పరిశీలించడం, త్రైమాసిక తనిఖీలు నిర్వహించడం వంటి బాధ్యతలు కూడా అధికారికంగా వివరించబడ్డాయి.

- **ఎంబుక్ తెరిస్తే .. లెక్క తేలదా ?**

రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ..
- గ్రామపంచాయతీ తీర్మానం
- పరిపాలనా అనుమతి
- సాంకేతిక అనుమతి
- అంచనా పత్రాలు
- వర్క్ ఆర్డర్
- ఎంబుక్
- బిల్లులు
- నిధుల విడుదల వివరాలు
- పని పూర్తయిన ధ్రువీకరణ
- సంబంధిత పథకం మార్గదర్శకాలు

వంటి రికార్డులు పరిశీలిస్తే అసలు విషయం



బయటపడే అవకాశం ఉంది.
అయితే ఇంత సులభంగా పరిశీలించగల రికార్డుల విషయంలోనూ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?

- **కార్యదర్శిపై ఆరోపణలు .. విచారణ ఎక్కడ**

సీసీ రోడ్డు వ్యవహారంతో పాటు పంచాయతీ కార్యదర్శి వ్యవహారశైలిపై గతంలోనూ పలువురు ఆరోపణలు చేశారని గ్రామస్థులు చెబుతున్నారు. చెరువు మట్టి తరలింపు, ఇంటి నంబర్ల మంజూ రు, ప్రభుత్వ స్థలానికి సంబంధించిన వ్యవ హారాలు, కొందరి నుంచి అధిక మొత్తంలో డబ్బు లు వసూలు చేశారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు.

- **ఇవి నిజమా? అవాస్తవమా? అన్నది అధికారులు తేల్చాలి.**

విచారణ జరగకముందే ఎవరినీ దోషిగా తేల్చడం సరికాదు. అదే సమయంలో ఫిర్యాదు లు, ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని పరిశీలిం చకుండా వదిలేయడం కూడా ప్రజల్లో అనుమా నాలకు తావిస్తుందని గ్రామస్థులు అంటున్నారు.

- **చట్టం ఉన్నది .. తనిఖీలు ఎక్కడ ?**

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018 ఆధారంగా గ్రామపంచాయతీ పాలనలో బాధ్యతలు, ఆర్థిక నిర్వహణ, రికార్డుల నిర్వహ ణ, పనుల అమలు, పర్యవేక్షణకు వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ అధికారిక పత్రాలు కూడా మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకునే వ్యవస్థను వివరిస్తున్నాయి.

- **అయితే ధూపహాడ్ వ్యవహారంలో ఆ పర్యవేక్షణ ఎక్కడ జరిగింది?**

- **జిల్లా అధికారులు ఏం తేల్చారు ? కథనాలు ప్రచురితమై రోజులు గడుస్తున్నా..**

విచారణ ఆదేశించారా?
రికార్డులు తెప్పించారా?
క్షేత్రస్థాయి పరిశీలన చేశారా?
బాధ్యుల నుంచి వివరణ కోరారా?
లేదా ఫైల్ ఏదైనా బీరువాలోనే ఉందా?

అన్నది జిల్లా ప్రజలకు తెలియాల్సి ఉంది.
ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ప్రజాధనం వినియోగంలో ముందుగానే పర్యవేక్షణ ఉండటం ముఖ్యమని స్థానికులు పేర్కొంటున్నారు.

- **మౌనం కూడా సమాధానమేనా ?**

ఆరోపణలు నిరాధారమైతే అధికారులు ధైర్యంగా రికార్డులతో ఖండించాలి. పనిలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘన జరగలేదని స్పష్టం చేయాలి. ఒకవేళ రికార్డుల పరిశీలనలో తప్పి దాలు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.
కానీ ఆరోపణలపై విచారణ కూడా లేదు.. అధికారిక వివరణ కూడా లేదు.. అయితే ప్రజలు ఎవరిని ప్రశ్నించాలి?

- **కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్**

ధూపహాడ్ సీసీ రోడ్డు వ్యవహారంతో పాటు పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఆరోపణలన్నింటినీ ఒకే దర్యాప్తులో పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.
రోడ్డుకు ఖర్చయిన మొత్తం ఎంత?
నిధులు ఏ పథకం నుంచి వచ్చాయి?
తీర్మానం ఉందా?
అనుమతులు ఉన్నాయా?
పని ఎవరి ఆధ్వర్యంలో జరిగింది?
ఎంబుక్‌లో ఏం నమోదైంది?
బిల్లులు ఎవరికి చెల్లించారు?
పని ప్రజా ప్రయోజనానికా? వ్యక్తిగత ప్రయోజనానికా?
అన్న అంశాలపై సమగ్ర రికార్డు ఆధారిత విచారణ జరిపి ప్రజల ముందు వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.
ప్రజాధనం విషయంలో ప్రశ్నలు వస్తే.. సమాధానం ఇవ్వాల్సింది ప్రజలే కాదు.. బాధ్యత వహించాల్సింది అధికార యంత్రాంగమే.
ఇకనైనా జిల్లా పంచాయతీరాజ్ అధికారులు కళ్లు తెరిచి విచారణకు దిగుతారా? లేక ఈ వ్యవహారం కూడా ఫైళ్లలోనే మగ్గిపోతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుంది




**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై టీపీసీసీ సీనియర్ నేత రమ్యారావు మండిపడ్డారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. నేను కేసీఆర్ సొంత అన్న బిడ్డను. కేటీఆర్ ఆరోపిస్తున్నట్లుగా ఆ వందల ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం. మేము కాకుండా సంబంధంలేని సంతోష్ రావు కేసీఆర్ దగ్గర ఎందుకు ఉంటున్నాడు? ఆయన అడ్డగోలుగా సంపాదించి నన్ను, కవితను ఇంటి నుంచి బయటకు పంపిస్తే నువ్వు (కేటీఆర్) ఎందుకు మౌనంగా ఉంటున్నావు? నీకు సంతోష్ బినామీనా? ఎందుకు భయపడుతున్నావు?' అని రమ్యారావు వ్యాఖ్యానించారు.సంతోష్ రావుకు 2013లో క్వారీలో 25 శాతం వాటా ఉండేదని, 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులో ముంపుకు గురైందంటూ సంతోష్ ఇంటి వాళ్లందరూ ఇళ్ల పట్టాలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. కుదురుపాక గ్రామానికి సంబంధం లేని వారు కూడా ప్లాట్లు తీసుకున్నారని విమర్శించారు. కుదురుపాక గ్రామంలో ఒక్క సంతోష్ రావు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి 8 ప్లాట్లు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. '2018లో సంతోష్ రావుకు రాజ్యసభలో అవకాశం ఇచ్చారు. ఆ సందర్భంగా సంతోష్ ఒక్క ప్లాట్‌ను మాత్రమే అఫిడవిట్‌లో చూపించారు. 8 ప్లాట్లు తీసుకుని ఒక్క ప్లాటే ఎలా చూపించారు? 200 గజాల భూమిని కూడా వదలకుండా అడ్డగోలు అక్రమాలకు పాల్పడ్డారు. అంతేకాకుండా కుదురుపాక గ్రామంలో మెయిన్ రోడ్డులో బాధితుల భూములను అడ్డగోలుగా కొన్నాడు' అని రమ్యా రావు పేర్కొన్నారు

# హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్తత.. నిమజ్జనానికి అనుమతి ఇవ్వాలంటూ నిరసన.




**హైదరాబాద్:** నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ట్యాంక్ బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతి ఇవ్వకపోవ డాన్ని నిరసిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఆందోళ నకు దిగారు. నిమజ్జనంపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ట్యాంక్ బండ్ వద్ద బైఠాయించారు. నిరసనలో భాగంగా అక్కడ చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను ఉత్సవ సమితి ప్రతినిధులు తొలగించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పలువురు పోలీసులు కిందపడిపోయారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ట్యాంక్ బండ్‌పై గణేశ్ నిమజ్జనానికి అనుమతి ఇవ్వాల్సిందేనని భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. బారికేడ్లను తొలగించిన అనంతరం వారు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా, గణేశ్ నిమజ్జనం వేళ ట్యాంక్ బండ్ వద్ద ఆంక్షలపై ఉత్సవ సమితి అభ్యం తరం వ్యక్తం చేస్తోంది. నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినప్పటికీ, ట్యాంక్ బండ్ వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ట్యాంక్ బండ్ వద్ద నిరసనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

# బండ్లగూడ ఆర్టీవో ఆఫీసులో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు.. ముగ్గురు అధికారులపై సస్పెన్షన్ వేటు




**హైదరాబాద్, సెప్టెంబర్ 21 :** బండ్లగూడ ఆర్టీవో ఆఫీసులో ఏసీబీ అధికారులు (సోమవారం) ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆర్టీవో అధికారులపై ఆయా వాహనదారుల నుంచి పలు ఫిర్యాదులు అందడంతో ఏసీబీ రంగంలోకి దిగినట్లు సమాచారం. తమ దగ్గర సరైన కాగితాలు ఉన్నా ఆర్టీవో కార్యాలయం చుట్టూరా తిప్పుకుంటున్నారని వాహనదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, కానిస్టేబుల్ అరుణ్ కార్యాలయంలోని చాంబర్‌లో నగదు లెక్కిస్తున్న వీడియో దృశ్యాలు రికార్డయ్యాయి.నగదు లెక్కిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారుల సోదాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆర్టీవో అధికారులను ఏసీబీ బృందం ప్రశ్నిస్తోంది. ఆర్టీవో కార్యాలయంలో గంటకు పైగానే సోదాలు కొనసాగుతున్నాయని సమాచారం. ఏసీబీ అధికారులు ఆయా ఫైళ్లను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తనిఖీలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ట్యాంక్‌బండ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత.. పోలీసులతో ఉత్సవ సమితి ఘర్షణ.. బారికేడ్లు తొలగింపు!



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనం అంశం మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హుస్సేన్‌సాగర్‌లో ట్యాంక్ బండ్ వైపు విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదంటూ అధికారులు ఏర్పాటు చేసిన ఆంక్షలను వ్యతిరేకిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనకు దిగింది. ఈ క్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. దీంతో ట్యాంక్‌బండ్ పరిసరాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.వివరాల్లోకి వెళితే.. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉత్సవ సమితి ప్రతినిధులు అక్కడ బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జీహెచ్‌ఎంసీ ఏర్పాటు చేసిన కొన్ని బారికేడ్లను తొలగించేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ తోపులాటలో కొందరు పోలీసులు కిందపడిపోయినట్లు సమాచారం. అప్రమత్తమైన ఉన్నతాధికారులు అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.మరోవైపు తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే పర్యావరణ పరిరక్షణ కోసం హుస్సేన్‌సాగర్‌లో, ముఖ్యంగా ట్యాంక్‌బండ్‌పై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాల నిమజ్జనాన్ని నియంత్రిస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ, పోలీసు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇందులో భాగంగానే టఇక్కడ నిమజ్జనం నిషిద్ధమంటూ ఫ్లెక్సీలను కూడా పెట్టారు.అయితే, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్పాట్లపై దృష్టి సారించింది. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో మట్టి, పర్యావరణ హిత విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను సిద్ధం చేస్తున్నారు. పీఓపీ విగ్రహాల కోసం ప్రత్యేకంగా కృత్రిమ కొలనులను (బేబీ పాండ్స్) ఏర్పాటు చేస్తున్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## పిఠాపురం నియోజకవర్గంలో పవన్ పర్యటన - ప్రారంభోత్సవాలతో బిజీబిజీ



కాకినాడ జిల్లా :పిఠాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. ఎఫ్?కే పాలెంలో డిప్యూటీ సీఎంకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. తొలుత మైసమ్మ ఆలయాన్ని సందర్శించిన ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మైసమ్మ చెరువు వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. చెరువు అభివృద్ధికి ముందు, తర్వాత ఉన్న పరిస్థితుల్లో వ్యత్యాసాన్ని అధికారులు వివరించారు.ఆధునీకరించిన మైసమ్మ చెరువును పవన్ కల్యాణ్ ప్రారంభించారు. చెరువు గట్టుపై ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌తోపాటు ఓపెన్ జిమ్‌ను పరిశీలించారు. గట్టుపై నడుస్తూ గ్రామస్థులకు అభివాదం చేశారు. ఎఫ్?కే పాలెంలో సైడ్ కాల్వలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం, విలేజ్ క్లినిక్‌ను సందర్శించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరును పరిశీలించారు. మైసమ్మ చెరువు నుంచి ఎఫ్?కే పాలెం సెంటర్ వరకు నడుచుకుంటూ వెళ్లిన పవన్ మార్గం మధ్యలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులను ముద్దాడుతూ వారితో మమేకమయ్యారు.ఎఫ్?కేపాలెం నుంచి పీఠికావనం వరకు ప్రజలకు అభివాదం చేస్తూ వెళ్లిన పవన్ పిఠాపురంలో రూ.1.83 కోట్లతో నిర్మించిన పీఠికాపుర వనాన్ని ప్రారంభించారు. పీఠికాపుర వనంలో మొక్కలు, బటర్ ఫ్లై పార్క్, చిల్డ్రన్స్ పార్కును పరిశీలించారు. పీఠికాపుర వనంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్యే పెండం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన.. వందల కోట్ల పనులకు శ్రీకారం

తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించిన సీఎం చంద్రబా నాయుడు, నియోజకవర్గాన్ని 'స్వర్ణ కుప్పం'గా తీర్చిదిద్దే దిశగా వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఒకే రోజు పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో ఆయన పర్యటన బిజీబిజీగా సాగింది. పర్యటనలో భాగంగా రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాల భవనాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కుప్పం మున్సిపాలిటీలో రూ.38 కోట్ల విలువైన వివిధ ప్రభుత్వ పనులకు భూమిపూజ నిర్వహించారు. రూ.3.30 కోట్లతో పూర్తిచేసిన సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను, మెటీరియల్ రికవరీ కేంద్రాన్ని ప్రారంభించారు. మల్లనూరులో 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. దీంతోపాటు వ్యవసాయ ఫీడర్ల కోసం ఉద్దేశించిన 15 మెగావాట్ల పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష.. రైతులకు సీఎం పిలుపు



అనంతరం 'స్వర్ణ కుప్పం' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న చంద్రబాబు, పలువురు లబ్ధిదారులతో నేరుగా సంభాషించారు. హంద్రీనీవా కాలువ ద్వారా లబ్ధి పొందిన రైతుతో మాట్లాడుతూ.. వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని హితవు పలికారు. "వాతావరణ సమతుల్యం దెబ్బతినడం వల్లే ఎల్ నినో వంటి పరిస్థితులు ఏర్పడి వర్షాభావం నెలకొంది. దీనివల్ల కృష్ణా, గోదావరి నదులకు నీరు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సేంద్రీయ ఎరువులు, బయోచార్ వంటి విధానాలతో భూసారాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. ప్రకృతి సేద్యం శ్రీరామరక్ష అనే విధానాన్ని పాటిద్దాం" అని రైతులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మంది ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని, ఈ సంఖ్యను మరింత పెంచుదామని అన్నారు. భూములను ఖాళీగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచిస్తూ, కరవు నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా పీ4 కార్యక్రమం కింద లబ్ధి పొందిన లక్ష్మి అనే మహిళ తన అనుభవాలను పంచుకున్నారు. ప్రభుత్వం, టీవీఎస్ సంస్థ సహకారంతో ఇటుకల బట్టీ ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తగా మారానని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. "ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని స్పష్టం చేశారు. టీవీఎస్, అదానీ, మెగా వంటి సంస్థలు 8900 కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా నిలబెడుతున్నాయని అభినందించారు. అలాగే, కుప్పంలోని ఓ కంపెనీలో ఉద్యోగం పొందిన సురేఖ అనే యువతిని అభినందిస్తూ, ప్రతి కుటుంబంలోనూ స్టార్టప్‌లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రావాలని ఆకాంక్షించారు.

# విజయవాడలో టీచర్లు ఎం వైఎస్సార్సీపీ శ్రేణులు - శాప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

విజయవాడ:విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మెగా డీఎస్సీ-2025 స్పోర్ట్స్ కోటా టీచర్లు, వైఎస్సార్సీపీ నేతలు పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై ఆ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో వాటిని ఉపాధ్యాయులు ఖండిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో క్రీడలశాఖ మంత్రి రాంప్రసాద్?రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు, శాప్ ఎండీ భరణికి వినతిపత్రాలు అందజేసేందుకు శాప్ కార్యాలయం వద్దకు స్పోర్ట్స్ కోటా టీచర్లు వచ్చారు.అదే సమయంలో వైఎస్సార్సీపీ నేతలు కార్యాలయం బయట ధర్నాకు దిగారు. నిరసనకు పోలీసుల అనుమతి లేకపోయినా ఆ పార్టీ నాయకులు దేవినేని అవినాశ్?, జోగి రమేశ్? నేతృత్వంలో పలు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వైఎస్సార్సీపీ శ్రేణులు, మద్దతుదారులు కార్యాలయాన్ని ముట్టడించారు. డీఎస్సీలో అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆరోపించారు. దీంతో ఇటు టీచర్లు, అటు ఆ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేశారు.వైఎస్సార్సీపీ నేతల ఆరోపణలను స్పోర్ట్స్ కోటా టీచర్లు తీవ్రంగా ఖండించారు. "తమ సర్టిఫికెట్లు, మెడళ్లు నిజమైనవి. ఇకనైనా వాస్తవాలు తెలుసుకుని నిందలు మానుకోవాలి. ఆరోపణలు చేసే వారికి ఆధారాలు చూపిస్తాం" అని టీచర్లు నినాదాలు చేశారు. దీంతో మరింత రెచ్చిపోయిన వైఎస్సార్సీపీ శ్రేణులు "రా రా అంటూ మీసం మేలేస్తూ" కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. గేట్లు దూకి శాప్ కార్యాలయంలోకి ప్రవేశించేందుకు యత్నించారు.ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నేతలు, ఉపాధ్యా



యులపై వాటర్ బాటిళ్లు విసిరారు. ఉపాధ్యాయులపై దాడిని అడ్డుకునేందుకు వెళ్లిన టీడీపీ యువగళం టీమ్‌పై కూడా వారు విరుచుపడ్డారు. దీంతో తమకు గాయాలయ్యాయని బాధితులు తెలిపారు. క్రమంగా ఈ వ్యవహారం రాజకీయ నిరసనకు, ఉపాధ్యాయుల ప్రతిస్పందనకు దారితీసింది. తమ వద్ద నియామకాలకు సంబంధించిన అక్రమాలపై ఆధారాలు ఉన్నాయని ఆ పార్టీ నాయకులు చెబుతుండగా, టీచర్లు తమ వద్దా ఒరిజినల్ సర్టిఫికెట్లు, మెడల్స్ ఉన్నాయని నినదించారు. తమ జోలికి వస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.
దీంతో నిరసన మరింత ఉద్రిక్తతకు దారి తీసింది. ఉపాధ్యాయ మద్దతుదారులు, వైఎస్సార్సీపీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరువర్గాలకు చెందిన కొందరు బాహాబాహీకి దిగారు. వీరిని నిలువరించే క్రమంలో పోలీసులు, వైఎస్సార్సీపీ నేతల మధ్య తోపులాట జరిగింది. ఇలా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విజయవాడ ప్రధాన రహదారి బందరు రోడ్డుపై వైఎస్సార్సీపీ నాయకుల ఆందోళనతో ట్రాఫిక్ స్తంభించిపోయింది.మరోవైపు శాప్ కార్యాలయం ముందు రోడ్డుపై వైఎస్సార్సీపీ ధర్నాతో బెంజ్ సర్కిల్ వైపు వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు, భద్రతా దళాలు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. వైఎస్సార్సీపీ నాయకులను మద్దతుదారులను అక్కడ నుంచి తరలించడంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం టీచర్లు శాప్ ఎండీ భరణితో మాట్లాడి తమ సమస్యలను విన్నవించుకున్నారు.అల్లర్లను ఖండించిన మంత్రి మండిపల్లి : శాప్ కార్యాలయం వద్ద వైఎస్సార్సీపీ నేతల అల్లర్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఖండించారు. దేవినేని అవినాశ్, జోగి రమేశ్ రౌడీ మూకతో అల్లర్లకు పాల్పడ్డారని ఆరోపించారు. రౌడీ మూకతో రాళ్లు, కోడిగుడ్లతో అల్లర్లకు దిగారని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాన్ని చుట్టుముట్టి ఉపాధ్యాయులపై దాడికి యత్నించడం హేయమైన చర్యన్నారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా టీచర్లపై దౌర్జన్యం చేయడం దుర్మార్గమని ఆయన తెలిపారు.ఉద్యోగాలు సాధించిన క్రీడాకారులు, టీచర్లను అవమానించడం సరికాదని మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి హితవు పలికారు. టీచర్లపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు. సహించేది లేదని తేల్చి చెప్పారు. టీచర్లపై దాడులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మండిపల్లి పేర్కొన్నారు.

## టీచర్లపై వైసీపీ దాడి.. వదిలే ప్రసక్తే లేదంటూ మంత్రి లోకేశ్ వార్నింగ్

**అమరావతి, సెప్టెంబర్ 21:**
విజయవాడలో డీఎస్సీ స్పోర్ట్ కోటా ఉపాధ్యాయులపై వైసీపీ నేతలు దాడి చేయడంపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. గురువులపై దాడి చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. గురువులపై దాడి చేసిన క్రిమినల్ గ్యాంగ్‌లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. వాళ్ల భరతం పడతామని వార్నింగ్ ఇచ్చారు.



అందరూ దైవంలా భావించే గురువులను వైన్ షాపులకు కాపలా పెట్టిన జగన్.. ఉపాధ్యాయులను గౌరవిస్తారని అనుకోవడం భ్రమ అని అన్నారు. అత్యుత్తమ ఆటతీరుతో రాష్ట్రం, దేశ సత్తాను ప్రపంచానికి చాటిన క్రీడాకారులను స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు అంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడిందని వ్యాఖ్యానించారు.జగన్ ఫేక్ ముఠా తప్పుడు నిందలతో అవమానాలు పాలైన స్పోర్ట్స్ కోటా డీఎస్సీ 2025 టీచర్లు తమకు న్యాయం చేయాలంటూ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారని మంత్రి తెలిపారు. క్రీడలతో దేశ పతాకాన్ని రెపరెపలాడించి, ప్రతిభతో టీచర్ ఉద్యోగం సాధించిన స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైసీపీ ఫ్యాక్షన్ ముఠా శాప్ కార్యాలయం వద్ద దాడికి దిగిందని మండిపడ్డారు. రౌడీ షీటర్లు, గంజాయి- బ్లేడ్ బ్యాచులను టీచర్లపైకి ఉసిగొల్పడం జగన్ నేర మనస్తత్వాన్ని బయటపెట్టిందని విమర్శించారు. పూజించాల్సిన గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేసిన జగన్ క్రిమినల్ గ్యాంగులను వదిలే ప్రసక్తి లేదన్నారు. టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలన్నారు. వైసీపీ ప్రేరేపిత రౌడీ షీటర్లు, గంజాయి-బ్లేడ్ బ్యాచుల పనిపడతామంటూ ఎక్స్‌లో లోకేశ్ పోస్ట్ చేశారు.

## సాయికృష్ణ కేసులో ఏసీబీ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సిట్

**విజయవాడ, సెప్టెంబర్ 21 :** గాదె సాయికృష్ణ మిస్సింగ్, డెత్ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టులో సిట్ అధికారులు ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. పోలీసుల దాడిలో అతను మరణించాడని పేర్కొన్నారు. సాయికృష్ణ అరెస్టు, పోలీసుల దాడిలో అతను హత్యకు గురైన వైనంపై కీలక ఆధారాలను కోర్టుకు సిట్ అధికారులు సమర్పించారు. స్వయంగా కోర్టు విచారణకు సిట్ ఐవో సుధాకర్ బాబు హాజరయ్యారు. అతని మిస్సింగ్ నుంచి మరణం వరకు చోటు చేసుకున్న పరిణామాలు, ఆయా ఘటనలను ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు.ఈ కేసును ఏపీ ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ చేయాలన్న ఆదేశాలకు అనుగుణంగానే విచారణ చేశామని సిట్ అధికారులు స్పష్టం చేశారు. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో ఏడుగురిని నిందితులుగా చేర్చి సిట్ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఆరోపణల తర్వాత కృష్ణలంక పోలీసులు వ్యవహరించిన తీరును ఛార్జ్‌షీట్‌లో సిట్ అధికారులు పేర్కొన్నారు. టెక్నికల్ ఎవిడెన్స్, ఫోరెన్సిక్ ఎవిడెన్స్, సాక్షుల స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు ఏసీబీ కోర్టుకు సమర్పించారు.




## తిరుమల బ్రహ్మోత్సవాలు - వైభవంగా శ్రీవారి చిన్నశేష వాహన సేవ

తిరుమల: తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు చిన్నశేష వాహనం వైభవంగా సాగింది. మలయప్పస్వామి ఐదు తలల చిన్నశేష వాహనంపై పాండురంగస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవిందనామ స్మరణ మధ్య తిరువాడ వీధుల్లో విహరించారు. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో పాల్గొని స్వామి వారికి కర్పూర హారతులు సమర్పించారు.ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు: చిన్నశేష వాహనసేవ సందర్భంగా తిరుమలలో వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ మలయప్పస్వామివారు దేవేరులతో కలిసి చిన్నశేష వాహనంపై



తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. స్వామివారి వాహనసేవకు ముందు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమతమ సంప్రదాయ కళారూపాలను భక్తి, సంగీతం, నృత్య సమ్మేళనంతో ప్రదర్శించి భక్తులను పరవశింపజేశారు.ఈ సందర్భంగా 9 రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాల నుంచి 539 మంది కళాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ ప్రాంతాల కళా సంప్రదాయాలను తిరుమలలో ఆవిష్కరించారు. రాత్రి 7 గంటలకు హంస వాహనసేవ జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో భాగమైన సీఎం: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి సీఎం హోదాలో 15వ సారి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో సీఎంకు పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో రవిచంద్ర స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. మరోవైపు తిరుమలలో మలయప్పస్వామి బ్రహ్మోత్సవాలు వైభంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, కుటుంబ సభ్యులు పెద్దశేష వాహన సేవలో పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ: తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఇందులో భాగంగా శ్రీవారి తరఫున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.

# రేపల్లె నేత మోపిదేవి శ్రీనివాసరావును సస్పెండ్ చేసిన జగన్


అమరావతి:ఐదు నెలల క్రితమే వైసీపీలో చేరిన శ్రీనివాసరావుబాపట్ల జిల్లా పార్టీలో గ్రూపు రాజకీయాలు నడుపుతున్నారని ఆరోపణలు
గత ఎన్నికల్లో రేపల్లె నుంచి ఓడిపోయిన శ్రీనివాసరావురేపల్లె నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత మోపిదేవి శ్రీనివాసరావును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ వైసీపీ అధినేత జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఐదు నెలల క్రితమే (గత మే నెలలో) శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీని వీడి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. అత్యల్ప కాలంలోనే సస్పెన్షన్ వేటు పడటం బాపట్ల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర



చర్చనీయాంశమైంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో రేపల్లె నియోజకవర్గం నుంచి పోటీ చేసి శ్రీనివాసరావు ఓటమిపాలయ్యారు. అయితే, వైసీపీలోకి వచ్చినప్పటి నుంచి స్థానిక వైసీపీలో సమాంతర గ్రూపు రాజకీయాన్ని నడుపుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. రాబోయే ఎన్నికల్లో రేపల్లె ఎమ్మెల్యే టికెట్ తనకే ఖరారైందంటూ నియోజకవర్గంలో ప్రచారం చేసుకోవడంపై స్థానిక కేడర్ అధిష్ఠానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. మరొకవైపు వర్గపోరు ప్రోత్సహించే నేతలను ఉపేక్షించకూడదనే ఉద్దేశంతోనే జగన్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## నిరుద్యోగులకు మరో గుడ్‌న్యూస్‌పోలీసుశాఖలో 2,050 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

అమరావతి :ఏపీ పోలీసు శాఖలో కొలువుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. పోలీసు శాఖలో 2,050 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 378 ఎస్సై, 11వందల 56 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది. ఎస్సై సివిల్ విభాగంలో 253 పోస్టులు, ఎస్సై ఏఆర్ విభాగంలో 116, ఎస్పీఎఫ్ విభాగంలో 9 ఎస్సై పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయ్యింది.ఎస్సై విభాగంలో కమ్యూనికేషన్ 50, పీటీవో 10 పోస్టులకు నోటిఫికేషన్ వచ్చింది. కానిస్టేబుల్ విభాగంలో సివిల్, ఏఆర్, ఫైర్, జైలు శాఖకు సంబంధించి 1,156 పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేశారు. కానిస్టేబుల్ విభాగంలో 542 సివిల్, 285 ఏఆర్, 158 ఫైర్ పోస్టులు ఉన్నాయి. జైలు వార్డెన్ పురుషులు-150, జైలు వార్డెన్ స్త్రీలు-21 పోస్టులకు¯ చేశారు. పీటీవో విభాగంలో 15 మెకానిక్స్ ,198 డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. కానిస్టేబుల్ విభాగంలో 43 సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది. సైంటిఫిక్ విభాగంలో 10 ఫిజిక్స్, 13 కెమిస్ట్రీ, 20 బయోలజీ పోస్టులకు నోటిఫికేషన్ చేశారు. త్వరలో రాత పరీక్ష తేదీల వివరాలను వెల్లడించనున్నారు.



# 'బీఎండబ్ల్యూ కార్లలో క్యాంపెయినర్లు- DUSU ఎన్నికల్లో డబ్బే పనిచేసింది' దీప్కే విమర్శలు



**దిల్లీ :**యూనివర్సిటీ విద్యార్థి సంఘం- ఎన్నికలపై కాక్రోజ్ జనతా పార్టీ కన్వీనర్ అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో మూడు కీలక పోస్టులను ాాదీవూ గెల్చుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ాాదీవూ పేరును ప్రస్తావించకపోయినా, ఞఖూఖ ఎన్నికల్లో ఎన్నికల్లో డబ్బే పనిచేసిందంటూ వ్యాఖ్యానించారు. దిల్లీ యూనివర్సిటీలో ప్రచారం చేసే వాళ్లు కోట్ల రూపాయల విలువైన రోల్స్ రాయిస్, ఆడి, బీఎండబ్ల్యూ వంటి కార్లలో వచ్చారని . ఈ మేరకు మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో మాట్లాడారు. డబ్బు ఉన్నవారికే ఎక్కువ అవకాశాలు దక్కుతున్నాయని, ఇలాంటి ఎన్నికల్లో సామాన్యులు పోటీ చేయడం సాధ్యమేనా అన్న ప్రశ్నను లేవనెత్తారు. గేట్లకు తాళాలు వేసినా నో కేసులు'ఆ తర్వాత యూనివర్సిటీల్లో రాజకీయ సిద్ధాంతాల ప్రభావంపై అభిజీత్ దీప్కే మాట్లాడారు. మహాత్మా గాంధీ అంతర్జాతీయ హిందీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కుముద్ శర్మకు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో సంబంధం ఉందని ఆయన ఆరోపించారు. ఆమె వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత 50 మందికి పైగా విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమస్యలపై ఆందోళన చేస్తే కేసులు నమోదవుతున్నాయని, మరోవైపు ాాదీవూ ఏదైనా నిరసన చేపట్టినా లేదా గేట్లకు తాళాలు వేసినా కేసులు పెట్టడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా దళిత, ఆదివాసీ విద్యార్థులను టార్గెట్ చేస్తున్నా రని ఆయన అన్నారు. యూనివర్సిటీలను ఒక రాజకీయ సిద్ధాంతానికి అనుగుణంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పైనా ఉద్యమంఇక మహారాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ వివేక్ భీమన్వర్ రాజీనామా చేయాలంటూ అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారని దీప్కే చెప్పారు. పరీక్షల వ్యవస్థపై విద్యార్థుల్లో నమ్మకం తగ్గుతోందని అన్నారు. త్వరలో వీూజ అభ్యర్థులతో కలిసి భీమన్వర్ రాజీనా మా ద్యా పేరుతో ఆన్‌లైన్ ప్రచారం ప్రారం భిస్తామని తెలిపారు. ఇందులో భీమన్వర్ ఎవరు, ఆయనపై ఉన్న ఆరోపణలు ఏంటి, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో ఆయనకున్న సంబంధం ఏంటి వంటి అంశాలను విద్యార్థులకు వివరించనున్నట్లు చెప్పారు.బాంబే ఘటనపైనా స్పందనఇటీవల ××ు బాంబేలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనపైనా అభిజీత్ దీప్కే స్పందించారు. పరీక్షలో మొబైల్ ఫోన్, చాట్?జీపీటీ ఉపయోగి ంచాడన్న ఆరోపణలతో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన బాధాకరమని అన్నారు. విద్యార్థి తప్పు చేసినా, బలవన్మరణానికి పాల్పడే స్థాయిలో పరిస్థితులు వెళ్లకుండా మానసికంగా అండగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు కౌన్సెలింగ్ అందించడం చాలా ముఖ్యమని చెప్పారు. విద్యా వ్యవస్థపై నమ్మకం కోల్పోయే పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. గిరిజన పాఠశాలలపై మరో పోరాటం.తాజాగా విదర్భ ప్రాంతంలో పర్యటించిన దీప్కే, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సరె కార్ల వినియోగాన్ని ప్రస్తావించడం హాట్ టాపిక్?గా మారింది. అక్కడితో ఆగకుండా యూనివర్సిటీల్లో రాజకీయ ప్రభావం, విద్యార్థుల సమస్యలు, వీూజ వ్యవహారం, గిరిజన పాఠశాలల వరకు ఆయన తన విమర్శలకు పదునుపెట్టారు.

## విద్యార్థులను కలిసిన ఐఐటీ బాంబే యాజమాన్యం.. 18 డిమాండ్లపై చర్చలు..





**ముంబై:**ముంబైలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే విద్యార్థి సాహిల్ వాకోడే (22) ఆత్మహత్య నేపథ్యంలో ఆందోళనలు మరింత తీవ్రరూపం దాల్చాయి. సాహిల్ మృతి నేపథ్యంలో విద్యార్థులు మూడు రోజులుగా నిరసన చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఐఐటీ బాంబే డైరెక్టర్ ప్రొఫెసర్ షిరీష్ కేదారే, నిరసనకారులతో సుదీర్ఘంగా సమావేశమై వారి 18 డిమాండ్లపై చర్చించారు విద్యార్థులు సమర్పించిన 18 అంశాల జాబితాపై ఆదివారం అర్ధరాత్రి దాదాపు మూడు గంటలపాటు చర్చ జరిగింది. అకడమిక్ కమిటీలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించడం, క్యాంపస్‌లో జరిగిన నాలుగు ఆత్మహత్యలపై స్వతంత్ర విచారణ జరపడం, ప్రొఫెసర్ల మానసిక ఆరోగ్యం కోసం వర్క్‌షాప్‌లు నిర్వహించడం వంటి అంశాలు ఈ డిమాండ్లలో ఉన్నాయి. ఈ డిమాండ్లపై అధికారిక ప్రకటన ఈరోజు వెలువడే అవకాశం ఉందని తెలుస్తోందివిద్యార్థి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ముంబై పవాయి పోలీసులు ఇప్పటికే ప్రొఫెసర్ సూర్యనారాయణ్ దుల్లాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు (××ు దీశీఎఝఎ 18 ఎవఝఅఎం). అలాగే, ఆత్మహత్యకు ప్రేరేపించారనే ఆరోపణపై భారతీయ న్యాయ సంహిత (దీచీూ) సెక్షన్ 108 కింద మరో కేసు పెట్టారు. సాహిల్ మరణానికి దారితీసిన పూర్తి పరిస్థితులు, విద్యార్థులు చేసిన

## అంతరిక్ష రంగంలో చైనా మరో అద్భుతం.. 2 రోజుల వ్యవధిలో ఏకంగా.



అంతరిక్ష రంగంలో చైనా మరోసారి తన సత్తా చాటింది. కేవలం రెండు రోజుల వ్యవధిలో నాలుగు రాకెట్ ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించింది. వీటిల్లో ప్రభుత్వ సంస్థలతో పాటు, ప్రైవేటు రాకెట్ లాంచ్ ప్రయోగాలు కూడా ఉండటం విశేషం. శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలు, భూపరిశీలన కోసం చైనా సంస్థలు సెప్టెంబర్ 15, 16 తేదీల్లో ఈ ప్రయోగాలను మూడు వేర్వేరు వేదికల నుంచి దిగ్విజయంగా నిర్వహించాయి. అవసరాల మేరకు త్వరిత గతిన శాటిలైట్‌ను ప్రయోగించే సత్తా తనకు ఉందని చైనా మరోసారి నిరూపించినట్టైంది.సెప్టెంబర్ 15న జికువాన్ శాటిలైట్ లాంచ్ సెంటర్‌లో తొలి ప్రయోగం విజయవంతమైంది. ప్రైవేటు సంస్థ లాండ్‌స్పేస్ అభివృద్ధి చేసిన జుక్యు-2ఈ రాకెట్ పది ఉపగ్రహాలను దిగ్విజయంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. శాటిలైట్ ఆధారిత బ్రాడ్‌బాండ్ సేవల కోసం ఉద్దేశించిన కియాన్‌ఫాన్ నెట్‌వర్క్ కోసం ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. ఈ నెట్‌వర్క్‌లో భాగంగా మొత్తం 10 వేల బ్రాండ్‌బాండ్ శాటిలైట్‌లను కక్ష్యలోకి ప్రవేశపెట్టాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది.అదే రోజున ఓరియన్ స్పేస్ అనే ప్రైవేటు సంస్థకు చెందిన గ్రావిటీ-1 రాకెట్‌తో మరో తొమ్మిది కియాన్‌ఫాన్ రాకెట్లను దిగ్విజయంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ప్రపంచంలో ఘనరూప ఇంధనాన్ని వినియోగించే అత్యంత శక్తిమంతమైన రాకెట్‌గా గ్రావిటీ-1కు పేరుంది. సముద్రంలోని నౌక నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగించడం గమనార్హంఇక చైనా ప్రభుత్వ రంగ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన మార్చ్-12 రాకెట్‌తో ప్రయోగాన్ని అద్భుతంగా నిర్వహించారు.

## 'భారతీయుల ఓటు హక్కును హరించే పద్ధతి'SIRపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు



**న్యూ ఢిల్లీ :**కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ పార్టీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఎస్ఐఆర్‌ను భారతీయుల ఓటు హక్కును హరించే పద్ధతిగా అభివర్ణించింది. అయితే సర్ ప్రక్రియలో భాగంలో సమర్పించిన ఎన్యూమరేషన్ ఫారంలో వ్యత్యాసాలు ఉండడంతో దేశ రాజధాని దిల్లీలో 33.13 లక్షల మంది ఈసీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా వేదికగా సోమవారం మండిపడ్డారు.2002లో జరిగిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నాటి వివరాలతో ప్రస్తుత ఓటర్ల వివరాలు సరిపోలకపోవడం వల్ల దిల్లీలో 33లక్షల మందికి పైగా నోటీసులు జారీ అయ్యాయి. ఇలా వ్యత్యాసాల కారణంగా నోటీసులు అందుకున్న వారిలో దివంగత ఆర్థికవేత్త బిబేక్ దేబ్రాయ్ పేరు కూడా ఉంది. దీనిపై వచ్చిన విమర్శనాత్మక పోస్ట్‌పై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పందించారు. వాస్తవానికి ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్నది భారతీయుల ఓటు హక్కును హరించే పద్ధతి (అనే పదబంధాన్ని నిలువు వరుసలో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇందులో ప్రతి పదం మొదటి పెద్ద అక్షరం కలిపి చదివితే (మోదీ) అని వస్తుంది. ఇలా జైరాం రమేశ్ పరోక్షంగా నరేంద్ర మోదీపై విమర్శలు గుప్పించారు.'జీడీపీ గణాంకాలు మోదీ సర్కార్‌కు తాత్కాలిక ఆనందాన్ని ఇవ్వొచ్చు'వివిధ నిత్యావసర వస్తువులపై జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రభావం విపరీతంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం వల్ల నిర్వీర్యం అయిపోతుందని జైరాం రమేశ్ ఆరోపించారు. త్రైమాసిక జీడీపీ గణాంకాలు అధికార పక్షానికి తాత్కాలిక ఆనందాన్ని ఇవ్వవచ్చుని, కానీ భారత వృద్ధి కథలో ప్రధాని నరేంద్ర మోదీ గుర్తించని అనేక లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. జీఎస్టీ హేతుబద్ధీకరణ తర్వాత పెరిగిన వస్తువుల ధరల వల్ల లభించిన ప్రయోజనాలు చాలా వరకు ఆవిరైపోయాయని ఎద్దేవా చేశారు."2025 సెప్టెంబర్‌లో జరిగిన జీఎస్టీ రేట్ల కోతలను విప్లవాత్మకమైనవిగా ప్రకటించారు. వాస్తవానికి అవి ఎప్పుడో జరగాల్సింది. ఉదాహరణకు జీఎస్టీ సంస్కరణల వల్ల ఆటోమొబైల్ అమ్మకాలు లాభపడగా, వస్త్ర అమ్మకాలు పడిపోయాయి. అనేక వినియోగ వస్తువుల్లో చెప్పుకోదగిన వినియోగం పెరగకుండానే ఏడాదిలోపే ధరలు దాదాపు జీఎస్టీ కోతలకు ముందున్న స్థాయికి తిరిగి వచ్చాయి. త్రైమాసిక జీడీపీ గణాంకాలు మోదీ ప్రభుత్వానికి తాత్కాలిక ఆనందాన్ని ఇవ్వవచ్చు. కానీ భారత వృద్ధి కథలో అనేక లోపాలు ఉన్నాయి. వాటిని ప్రధాని మోదీ, ఆయన అనుచరుల బృందం అస్సలు గుర్తించడం లేదు."--జైరాం రమేశ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి'మోదీ 'అచ్చే దిన్' హామీ ఏమైంది 'మరోవైపు, దేశంలో ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల పేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాలను దుర్భరం చేశాయని జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు కేంద్రం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత నెలలో సుగంధ ద్రవ్యాల ధరలు 10 నుంచి 25 శాతం వరకు పెరిగాయని పేర్కొన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా పప్పుధాన్యాలు, నిత్యావసర ఆహార పదార్థాలు పేద కుటుంబాలకు అందుబాటులో లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ద్రవ్యోల్బణంపై ప్రభుత్వ స్పందన గురించి ఏదని ప్రధాని నరేంద్ర మోదీని ప్రశ్నించారు. మోదీ ఇచ్చిన 'అచ్చే దిన్' హామీ ఏమైందని ఎద్దేవా చేశారు."దేశంలో ఉల్లిధరలు భగ్గుంటున్నాయి. ఉల్లిపాయల సగటు ధర జూన్‌లో కిలోకు రూ. 29.50 ఉండగా, సెప్టెంబర్‌లో అది రూ. 53.78కు పెరిగింది. ఉల్లి ధరలు మూడున్నర నెలల కాలంలో 82.3 శాతం పెరిగాయి. ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. ప్రభుత్వం మౌనంగా ఉంది. ఇదేనా నవ భారతం?. దేశంలో ఉన్న అదుపులేని ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించాలి" అని జైరాం రమేశ్ డిమాండ్ చేశారు.

# 31 సినిమాలకు సెన్సార్ మినహాయింపు కట్.. కేంద్రంపై శశిథరూర్ ఫైర్




**కేరళ :**ఫిల్మ్ ఫెస్టివల్‌లో 31 చిత్రాలకు సెన్సార్ మినహాయింపు నిరాకరణ ఇది భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి అని కేంద్రంపై శశిథరూర్ విమర్శ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరిన కేరళ చలనచిత్ర అకాడమీ రాజకీయ, సామాజిక అంశాలపై ఉన్న చిత్రాలను తిరస్కరించినట్లు ఆరోపణలు కేరళలో నిర్వహించనున్న 18వ అంతర్జాతీయ డాక్యుమెంటరీ, షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ (ఐడీఎస్ఎఫ్ఎఫ్‌కే)లో ప్రదర్శించాల్సిన 31 చిత్రాలకు సెన్సార్ మినహాయింపు ఇచ్చేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిరాకరించడం వివాదానికి దారితీసింది. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఇది భావప్రకటనా స్వేచ్ఛపై జరుగుతున్న దాడి అని ఆయన అభివర్ణించారు.ఈ అంశంపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు 'ఎక్స్' వేదికగా శశిథరూర్ ఒక విజ్ఞప్తి చేశారు. అధికారుల నిర్ణయాన్ని పక్కనపెట్టి, సదరు చిత్రాలకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఇటువంటి చర్యల వల్ల అంతర్జాతీయ స్థాయిలో సృజనాత్మక కళాకారులు, చిత్రనిర్మాతల దృష్టిలో భారత ప్రతిష్ఠ మసకబారుతుందని ఆయన హెచ్చరించారు.తిరువనంతపురంలో సెప్టెంబర్ 25 నుంచి 30 వరకు ఈ ఫెస్టివల్ జరగనుంది. నిర్వాహకులైన కేరళ రాష్ట్ర చలనచిత్ర అకాడమీ మొత్తం 347 చిత్రాలను పరిశీలన కోసం పంపగా, కేంద్రం 31 చిత్రాలకు మినహాయింపును నిలిపివేసింది. వీటిలో రాజకీయ అసమ్మతి, కుల వివక్ష, గాజా సంక్షోభం, ఇరాన్ నిరసనలు వంటి అంశాల నేపథ్యంగా రూపొందించిన చిత్రాలు ఉన్నాయి. తిరస్కరించిన వాటిలో అట్టప్పాడి గిరిజనుల జీవితంపై తీసిన 'గ్లోబ్' అనే మలయాళ చిత్రం కూడా ఉండటం గమనార్హం.కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం చలనచిత్ర ఉత్సవాల నిర్వహణ స్వేచ్ఛను హరించడమేనని కేరళ సాంస్కృతిక శాఖ మంత్రి పి.సి. విష్ణునాథ్ విమర్శించారు. మరోవైపు, చలనచిత్ర అకాడమీ ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కేంద్రాన్ని అభ్యర్థించింది. ఇప్పటికే జ్యూరీ సభ్యులు, చిత్రనిర్మాతలు ప్రయాణ ఏర్పాట్లు చేసుకున్నారని, స్క్రీనింగ్ ఫీజులు కూడా చెల్లించామని అకాడమీ స్పష్టం చేసింది. ఈ ఆకస్మిక నిర్ణయం వల్ల ఫెస్టివల్ షెడ్యూల్ అస్తవ్యస్తమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

## ఇరాన్ యుద్ధం ముగిసినట్లేనా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్లాన్ ఏంటి



**ఇరాన్-అమెరికా:** యుద్ధం ప్రారంభమై ఆరు నెలలు గడిచింది. ఇప్పటికే అప్పుడప్పుడూ దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో యుద్ధం ముగిసిందని ట్రంప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఇందుకు అనుగుణంగా ప్రకటన చేసేందుకు ట్రంప్ కార్యాలయం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇదే సమయంలో హోర్ముజ్ జలసంధితోపాటు, మిడిల్ ఈస్ట్‌లో సైన్యాన్ని మోహరించాలని కూడా అమెరికా భావిస్తోంది. యుద్ధాన్ని ముగిసినట్లు ప్రకటించడం, సైన్యాన్ని మోహరించడం వంటి అంశాలపై ట్రంప్ కార్యాలయం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ విషయంలో అధికారిక ప్రకటన ఏమీ వెలువడలేదు. మరోవైపు.. మిడిల్ ఈస్ట్‌లో భారీగా అమెరికా సైన్యాన్ని మోహరించాలని ఆ దేశ రక్షణ శాఖ సెక్రెటరీ పీట్ హెగ్సెత్ ఆదేశించారు.గత ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కుంటోంది. ఈ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. చమురు సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దీంతో ట్రంప్ సర్కార్‌పై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఈ నేపథ్యంలో అవసరమైతే ఇరాన్‌తో కుదుర్చుకోవాలని భావించిన అణు ఒప్పందాన్ని కూడా రద్దు చేసుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. అయితే, దీనికి బదులుగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా తెరవాలని ట్రంప్ కోరనున్నటు తెలుస్తోంది. ఈ విషయంలో ఇంకా ట్రంప్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## కెన్యాలో హెలికాప్టర్ కూలి ఈక్వెడార్ ఇంటెలిజెన్స్ చీఫ్‌తో సహా ఏడుగురు మృతి

**కెన్యా:** కెన్యాలోని సంబురు కౌంటీలో బుధవారం జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఈక్వెడార్ ఇంటెలిజెన్స్ చీఫ్ మిచెల్ సెన్సి-కాంటుగి, ఆయన భార్య స్టెఫానీ హోలిహాన్ తో సహా ఒక అమెరికన్ మీడియా ఎగ్జిక్యూటివ్, నలుగురు ఇతర అమెరికన్లతో సహా మొత్తం ఏడుగురు మరణించారు. లోయిసాబాలోని ఒక వన్యప్రాణి సంరక్షణ కేంద్రం నుంచి ఇవాసో నైరో నదికి హెలికాప్టర్ విహారయాత్రకు వెళుతుండగా ఉదయం 9:13 గంటలకు ఈ ప్రమాదం సంభవించిందని కెన్యా పౌర విమానయాన అథారిటీ ) తెలిపింది.హెలికాప్టర్ ప్రమాదంలో మిచెల్ సెన్సి-కాంటుగి మరణించినట్లు ఈక్వెడార్ మాజీ అధ్యక్షుడు గిల్లెర్మో లాసో పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తరపున అధ్యక్షుడి కార్యాలయం నివాళులర్పించింది. అమెరికా మీడియా కథనం ప్రకారం ఈ ప్రమాదంలో మరణించిన అమెరికన్లలో మయామి రెస్టారెంట్ యజమాని రోజర్ డువార్టే కూడా ఉన్నారు.కాగా, కెన్యాలో హెలికాప్టర్ ప్రమాదాలు తరుచుగా జరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. 2026 ఫిబ్రవరిలో రిఫ్ట్ వ్యాలీలోని నంది కౌంటీలో జరిగిన ఒక హెలికాప్టర్ ప్రమాదంలో పార్లమెంట్ సభ్యునితో సహా ఆరుగురు మరణించారు. అలాగే 2024లో దేశ పశ్చిమ ప్రాంతంలో 11 మందితో ప్రయాణిస్తున్న ఆర్మీ హెలికాప్టర్ కూలిపోవడంతో కేవలం ఇద్దరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. సైనిక అధిపతి జనరల్ ఫ్రాన్సిస్ ఒమోండి ఒగొల్లా మరణించారు. జూన్ 2021లో, రాజధాని నైరోబీ సమీపంలో ల్యాండింగ్ అవుతుండగా వారి హెలికాప్టర్ కూలిపోవడంతో కనీసం 10 మంది సైనికులు మరణించిన విషయం తెలిసిందే.

# కేరళంలో బీభత్సం సృష్టిస్తున్న వర్షాలు.. ఐదుగురి మృతి, పలువురు గల్లంతు..



**తిరువనంతపురం:** కేరళంలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడటం, బురద ప్రవాహాలు, ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయి. దీంతో ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందగా.. పలువురు గల్లంతయ్యారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. భారీ వర్షాలకు మలప్పురం జిల్లాలోని కొట్టపుళ నదికి వరదనీరు పోటెత్తింది. అయితే, ఆదివారం సాయంత్రం వాందూర్‌కు చెందిన ఐదుగురు స్నానం చేసేందుకు నదిలోకి దిగారు. ఒక్కసారిగా ఆకస్మిక వరద రావడంతో ఐదుగురూ కొట్టుకుపోయారు.వారిలో ఇద్దరు మృతి చెందగా.. మరో ఇద్దరు గల్లంతయ్యారు. ఒకరిని స్థానికులు ప్రాణాలతో కాపాడారు. సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని గల్లంతైన వారి కోసం గాలిస్తున్నాయి. మరోవైపు, కొట్టాయం జిల్లా వేలతుస్సేరి వద్ద ఆదివారం సాయంత్రం కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తమిళనాడుకు చెందిన సంగీత అరుల్ లాల్ (35) అనే మహిళ మృతి చెందగా.. ఆమె స్నేహితురాలు తీవ్రంగా గాయపడింది. అలాగే, ఇడుక్కి జిల్లా కొట్టకంబూర్‌లో వర్షం కారణంగా నిన్న మధ్యాహ్నం ఓ షెడ్డులో తలదాచుకున్న ముగ్గురిపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా.. ఓ మహిళ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతోంది.భారీ వర్షాల నేపథ్యంలో అధికారులకు కేరళం ముఖ్యమంత్రి వి.డి.సతీసన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, వర్షాల్లో చిక్కుకున్న వారికి సహాయం అందించాలని ఆదేశించారు. ఈ మేరకు పరిస్థితిని అంచనా వేయడానికి విపత్తు నిర్వహణ అథారిటీ కమిషనర్ విఘ్నేశ్వరి.. ఇడుక్కి, కొట్టాయం జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఇడుక్కి, కొట్టాయం జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు, మరికొన్ని గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## మహిళల క్రికెట్‌లో స్వర్ణ పతకానికి

# భారత్, శ్రీలంక ఢీ

### నేటి ఉదయం 10.30గం.ల నుంచి



**ఐచి-నగోయా(జపాన్):** ఆసియా క్రీడల మహిళల క్రికెట్లో భారత జట్టు శ్రీలంకతో తలపడనుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత మహిళల జట్టు మంగళవారం జరిగే ఫైనల్లో శ్రీలంకను ఓడిస్తే మరోసారి స్వర్ణ పతకం చేజిక్కించుకోనుంది. ఈ మ్యాచ్ జపాన్‌లోని నిషిన్ కోరోగి స్పోర్ట్స్ పార్క్‌లో జరగనుంది. క్వార్టర్‌ఫైనల్లో బంగ్లాదేశ్‌పై 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన భారతజట్టులో ఓపెనర్లు షెఫాలీ వర్మ, స్మృతి మంధాన అద్భుత ఫామ్‌లో ఉన్నారు. బంగ్లాదేశ్‌పై షెఫాలీ కేవలం 49 బంతుల్లోనే 100 పరుగులు చేసి రికార్డు సెంచరీతో మెరిసింది. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగి 20 ఓవర్లలో 195/4 పరుగులు చేయగా.. ఛేదనలో బంగ్లాదేశ్‌ను 81 పరుగులకే ఆలౌట్ చేసి 114 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధాన మహిళల టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించింది. భారత జట్టు తరఫున ఫామ్‌లో ఉన్న షెఫాలీ వర్మ, స్మృతి మంధాన, కెప్టెన్ హర్మాన్‌ప్రీత్ కౌర్, ఆల్ రౌండర్ దీప్తి శర్మ మ్యాచ్ విన్నర్లుగా మారనుండగా.. శ్రీలంక జట్టు పూర్తిగా వారి స్టార్ కెప్టెన్ చమరి అతపత్తుపై ఆధారపడి ఉంది. ముఖాముఖి పోరులోనూ భారత్‌దే అగ్ర స్థానం. ఇప్పటివరకు మొత్తం 32 మ్యాచులు జరగ్గా.. భారత్ 26, శ్రీలంక 5మ్యాచుల్లో విజయం సాధించాయి. ఒక మ్యాచ్ రద్దయ్యింది. ఇప్పుడు ఆసియా గేమ్స్ ఫైనల్లోనూ ఈ రెండు జట్లు తలపడనున్నాయి. 2022 హ్యాంగ్‌జౌ ఆసియా గేమ్స్‌లో స్వర్ణం గెలుచుకున్న టీమిండియా,

ఈసారి కూడా టైటిల్‌ను కొట్టాలని చూస్తోంది. ఇక భారత్, శ్రీలంక మహిళలజట్లు ఆసియా కప్ ఫైనల్లో తలపడ్డాయి. బ్యాటింగ్‌కు దిగిన నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 183 పరుగులు చేయగా.. ఛేదనలో శ్రీలంకను కేవలం 111 పరుగులకే ఆలౌట్ చేసి 72పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తెలుగు తేజం, కడపకు చెందిన శ్రీచరణి(4/20) కెరీర్ బెస్ట్ బౌలింగ్‌లో చెలరేగి టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించింది. జట్లు(అంచనా)...భారత మహిళలు: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), మంధాన, షెఫాలీ వర్మ, కమిలిని, రీచా ఘోష్(వికెట్ కీపర్), ఫుల్మాలీ, దీప్తి శర్మ, శ్రేయాంక పాటిల్, శ్రీచరణి, నందిని శర్మ, క్రాంతి గాడ్.శ్రీలంక మహిళలు: ఆటపట్టు(కెప్టెన్), దిలానీ, హాసిని, హర్షిత, సమరవిక్రమ, దిల్హారీ, కరుణరత్నే, కౌషని(వికెట్ కీపర్), మిథాలీ, కవింది, చాముండి



## గురి తప్పని హిమాన్షు

20వ ఆసియా క్రీడల్లో మూడోరోజు భారత్‌కు మూడు పతకాలు దక్కాయి. షూటింగ్‌లో రజత, కాంస్యాలతోపాటు ఎంఎంఏలో మరో కాంస్య పతకం లభించింది. స్విమ్మింగ్‌లో శ్రీహరి నటరాజన్ ఫైనల్‌కు చేరగా.. పురుషుల బ్యాడ్మింటన్‌లో పురుషుల జట్టు బంగ్లాదేశ్‌ను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. పురుషుల 10మీ. ఎయిర్ రైఫిల్ ఫైనల్లో హిమాన్షు దిల్లాన్ రజత పతకాన్ని, రుద్రాంక్ష? పాటిల్ కాంస్య పతకాన్ని సాధించగా.. మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్(ఎంఎంఏ)లో సుచికా తారియాల్ తృటిలో సెమీస్‌లో ఓడి కాంస్య పతకానికి పరిమితమైంది. 20వ ఆసియా క్రీడల్లో మూడోరోజు భారత్‌కు మూడు పతకాలు దక్కాయి. షూటింగ్‌లో రజత, కాంస్యాలతోపాటు ఎంఎంఏలో భారత్‌కు మరో కాంస్య పతకం లభించింది. స్విమ్మింగ్‌లో శ్రీహరి నటరాజన్ ఫైనల్‌కు చేరగా.. పురుషుల బ్యాడ్మింటన్‌లో భారత పురుషుల జట్టు బంగ్లాదేశ్‌ను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. సోమవారం జరిగిన పురుషుల 10మీ. ఎయిర్ రైఫిల్ ఫైనల్లో హిమాన్షు దిల్లాన్ రజత పతకాన్ని, రుద్రాంక్ష పాటిల్ కాంస్య పతకాన్ని సాధించారు. మహిళల టేబుల్ టెన్నిస్‌లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం సాధించింది. **కబడ్డీ జట్టు శుభారంభం** భారత పురుషుల కబడ్డీ జట్టు శుభారంభం చేసింది. గ్రూప్-ఎలో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 49-24 పాయింట్ల తేడాతో ఆతిథ్య జపాన్‌ను ఓడించింది. ఎనిమిది సార్లు కబడ్డీ చాంపి యన్ భారత్ ముందు జపాన్ ఆటలు సాగలేదు. అర్ధభాగం ముగిసేసరికే భారత్ 31-9 పాయింట్లతో జపాన్‌పై స్పష్టమైన ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధభాగంలోనూ 40-12తో దూకుడు కనబరిచింది. ఆశూ మాలిక్, దేవాంక్ దలాల్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో సీనియర్లు పవన్ సెహ్రావత్, అర్జున్ దేశ్వాల్, అస్లామ్ ఇనామ్‌దార్‌లు కొద్దిసేపు మాత్రమే బరిలోకి దిగారు. ఆశూ సూపర్ రైడ్‌తో మూడు టాకిల్ పాయింట్లు సాధించాడు. రెండో గ్రూప్ లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు రిపబ్లిక్ ఆఫ్ కొరియాతో తలపడనుంది. **పురుషుల బ్యాడ్మింటన్ క్వార్టర్స్‌కు...** బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో భారతజట్టు క్వార్టర్ ఫైనల్లో అడుగుపెట్టింది. సోమవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో భారతజట్టు 3-0తో బంగ్లాదేశ్‌పై విజయం సాధించింది. తొలి సింగిల్స్‌లఓ లక్ష్యసేన్ 21-4, 21-12తో జమాన్ అయ్‌మన్‌పై, రెండో సింగిల్స్‌లఓ ఆయు శ్ శెట్టి 21-4, 21-13తో గౌరబ్ సింఘాపై, చివరి మ్యాచ్‌లో కిదాంబి శ్రీకాంత్ 21-15, 21-9తో జుమర్ అల్ అమిన్‌పై విజయం సాధిం చారు. మంగళవారం జరిగే క్వార్టర్‌ఫైనల్లో భారత పురుషుల జపాన్ జట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే భారత్ పతకం ఖాయం కానుంది.

## న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్.. రిజర్వ్ ఓపెనర్ రేసులో సాయి సుదర్శన్



ఇంటర్నెట్ డెస్క్: గాయం బారిన పడిన భారత యువ బ్యాటర్ సాయి సుదర్శన్ కోలుకున్నాడు. ఆస్ట్రేలియా-ఎ, భారత్-ఎ మధ్య మంగళవారం నుంచి ప్రారంభం కానున్న నాలుగు రోజుల ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో అతడు ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడు. ఈ మ్యాచ్‌లో రాణించి న్యూజిలాండ్ పర్యటనకు భారత టెస్టు జట్టులో రిజర్వ్ ఓపెనర్ స్థానాన్ని దక్కించుకోవాలని భావిస్తున్నాడు.సాయ్ సుదర్శన్ ఇప్పటివరకు భారత్ తరఫున ఏడు టెస్టులు ఆడాడు. అయితే ఆ మ్యాచ్‌ల్లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. ఇటీవల శ్రీలంక పర్యటనలో భారత్- ఎ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన అతడు రెండు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో వరుసగా 132, 168 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత కాలికి ఫ్రాక్చర్ కావడంతో టెస్టు సిరీస్‌కు దూరమయ్యాడు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సుమారు ఆరు వారాల పాటు పునరావాసం తీసుకుని తాజాగా పూర్తి ఫిట్‌నెస్ సాధించాడు. **రిజర్వ్ ఓపెనర్ స్థానం కోసం..** భారత్ టెస్టు జట్టులో రిజర్వ్ ఓపెనర్ స్థానం కోసం సుదర్శన్‌తో పాటు అమన్ మొఖాడే కూడా పోటీ పడుతున్నాడు. మరోవైపు భారత్-ఎ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న దేవదత్ పడిక్కల్ శ్రీలంకలో జరిగిన గత సిరీస్‌లో రెండు సెంచరీలు సాధించి టెస్టు జట్టులో మూడో స్థానాన్ని దాదాపు ఖాయం చేసుకున్నాడు. దీంతో సుదర్శన్ మరోసారి ఓపెనింగ్ స్థానంపై దృష్టి పెట్టాల్సి వచ్చింది. భారత టెస్టు జట్టులో వన్ డౌన్ బ్యాటర్, రిజర్వ్ స్పిన్నర్ స్థానాలపై సెలెక్టర్లు దృష్టి సారించారు. జనవరి చివరి వారం నుంచి మార్చి తొలి వారం వరకు జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నేపథ్యంలో ఈ స్థానాలకు ప్రాధాన్యం పెరిగింది. **రెండు లక్ష్యాలతో సిరీస్..** ఆస్ట్రేలియా-ఎ పర్యటనకు భారత్ రెండు ప్రధాన లక్ష్యాలతో సిద్ధమవుతోంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఐదు టెస్టులు ఉండటంతో.. ఆటగాళ్లకు గాయాలు లేదా ఫిట్‌నెస్ సమస్యలు తలెత్తినప్పుడు వారి స్థానాలను భర్తీ చేయగల ఆటగాళ్లను గుర్తించడం ఒక లక్ష్యం. అదే సమయంలో న్యూజిలాండ్‌లో జరగనున్న మూడు టెస్టుల పర్యటనకు ఎంపిక చేసేందుకు ఆటగాళ్లను కూడా సెలెక్టర్లు పరిశీలించనున్నారు.



## భారత్-జపాన్ స్పెషల్ టీ20కి టైఫూన్ ముప్పు

ఇంటర్నెట్ డెస్క్: భారత క్రికెట్ జట్టు చారిత్రక మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. మంగళవారం భారత్, జపాన్ పురుషుల జట్లు తొలిసారి అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లో తలపడనున్నాయి. 75 ఏళ్ల దౌత్య అనుబంధానికి గుర్తుగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే జపాన్‌లో టైఫూన్ ప్రభావంతో భారీ వర్షాలు, తుపాను పరిస్థితులు నెలకొనడంతో ఈ మ్యాచ్‌పై వాతావరణ ప్రభావం ఉంటుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.భారత్-జపాన్ స్పెషల్ టీ20 మ్యాచ్ సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనుంది. ఈ స్టేడియం కాంటో ప్రాంతంలోని టోచిగి ప్రిఫెక్చర్‌లో ఉంది. తుపాను ప్రభావం ఈ ప్రాంతంపైనా ఉండే అవకాశం ఉండటంతో మ్యాచ్ నిర్వహణపై సందేహాలు తలెత్తాయి. జపాన్ వాతావరణ సంస్థ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కొండచరియలు విరిగిపడటం, బలమైన గాలులు, వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. అయితే ప్రస్తుతం వాతావరణ అంచనాల ప్రకారం.. మంగళవారం మ్యాచ్‌కు దీర్ఘకాలికంగా భారీ వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి.సోమవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ.. మంగళవారం ఉదయం వాతావరణ పరిస్థితులు మెరుగుపడే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో ఎండ కూడా కనిపించే అవకాశం ఉంది. అయితే మధ్యాహ్నం సమయంలో చిరుజల్లులు పడే అవకాశాలు ఉండటంతో.. మ్యాచ్‌కు స్వల్ప అంతరాయం కలగొచ్చు. అయితే మ్యాచ్ పూర్తిగా రద్దయ్యేంత స్థాయిలో సుదీర్ఘమైన భారీ వర్షం సూచనలు కనిపించడం లేదని తెలుస్తోంది.

## ఆసియా గేమ్స్: కుమారుడి టీమ్ ఓటమి..

**ఇంటర్నెట్ డెస్క్:** ఆసియా క్రీడల్లో భారత స్విమ్మింగ్ బృందానికి మరోసారి నిరాశ ఎదురైంది. నటుడు ఆర్. మాధవన్ కుమారుడు వేదాంత్ పాల్గొన్న పురుషుల 4ఇ200 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే జట్టు ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. కేవలం 0.2 సెకన్ల తేడాతో ఫైనల్ బెర్త్‌ను కోల్పోయింది. దీంతో వేదాంత్ తన నిరాశను సోషల్ మీడియాలో పంచుకోగా.. తండ్రి మాధవన్ స్పందించాడు.సాజన్ ప్రకాశ్, దక్షన్ శశికుమార్, అనీష్ సునీల్‌తో కలిసి వేదాంత్ భారత రిలే జట్టులో బరిలోకి దిగాడు. సోమవారం జరిగిన క్వాలిఫికేషన్‌లో భారత జట్టు 7:24.32 సెకన్లలో రేసును పూర్తి చేసి 13 జట్లలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. టాప్-8 జట్లు మాత్రమే ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఎనిమిదో స్థానంలో నిలిచిన ఖతార్ 7:24.10 టైమింగ్ నమోదు చేసింది. దీంతో భారత్ కేవలం 0.22 సెకన్ల తేడాతో ఫైనల్ అవకాశాన్ని కోల్పోయింది. దీంతో వేదాంత్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో తన నిరాశను వ్యక్తం చేశాడు. '0.2 సెకన్ల తేడాతో ఫైనల్ మిస్ అయ్యాం. భారత జట్టులో అత్యుత్తమ టైమింగ్‌కు 0.5 సెకన్ల దూరంలో ఉన్నాను' అంటూ వేదాంత్ పోస్టు చేశాడు.ఈ స్టోరీని మాధవన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. గ్రాటిట్యూడ్ ఎమోజీని జత చేశాడు. కొడుకు ప్రదర్శనపై గర్వంగా ఉన్నాననే భావాన్ని ఆయన తన స్పందన ద్వారా తెలియజేశాడు. వేదాంత్‌కు ఇంకా రెండు వ్యక్తిగత ఈవెంట్లు ఉన్నాయి. సెప్టెంబర్ 23న 200 మీటర్ల ఫ్రీస్టైల్,

## చెన్నై సూపర్ కింగ్స్ హెడ్ కోచ్‌గా జహీర్ ఖాన్




**హైదరాబాద్ :** చెన్నై సూపర్ కింగ్స్ జట్టు హెడ్ కోచ్‌గా టీమ్‌ఇండియా మాజీ పేసర్ జహీర్ ఖాన్ నియమితులయ్యారు. ఈ విషయాన్ని సీఎస్‌కే తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో ప్రకటించింది. కొన్ని నెలల క్రితమే హెడ్ కోచ్ పదవి నుంచి న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్ వైదొలగిన సంగతి తెలిసిందే. ఆయన ఐపీఎల్ 2008వ సీజన్ నుంచి చెన్నైతోనే ఉన్నాడు.

## మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్‌లో భారత్‌కు తొలి పతకం



**హైదరాబాద్:** జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారిణి సుచికా తరిణాల్ చారిత్రాత్మక పతకం సాధించారు. మహిళల ట్రెడిషనల్ 60 కేజీల మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ విభాగంలో ఆమె కాంస్య పతకం దక్కించుకున్నారు. సెమీఫైనల్లో సింగపూర్‌కు చెందిన హుయ్ హూన్ టియోతో సుచికా హోరాహోరీగా తలపడ్డారు. నిర్ణీత సమయం ముగిసే సరికి పోరు డ్రాగా ముగిసింది. దీంతో తక్కువ బరువు ఉన్న క్రీడాకారిణిని విజేతగా ప్రకటించే నిబంధన ప్రకారం టియోను విజేతగా ప్రకటించారు. ఇద్దరు క్రీడాకారిణుల బరువుల్లో కేవలం 700 గ్రాముల తేడా ఉండటంతో ప్రత్యర్థి విజేతగా ప్రకటించారు. దీంతో సుచికా ఫైనల్ అవకాశాన్ని కోల్పోయి కాంస్యంతో సరిపెట్టుకున్నారు. తీర్పు ప్రకటించిన వెంటనే సుచికా తీవ్ర భావోద్వేగానికి గురై మైదానంలోనే కన్నీటి పర్యంతమయ్యారు. ఆసియా క్రీడల్లో మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ తొలిసారిగా ప్రవేశించిన ఈ ఏడాదే భారత్‌కు తొలి పతకం రావడం విశేషం. ఈ కాంస్యంతో ఆసియా క్రీడల్లో భారత్ మొత్తం పతకాల సంఖ్య ఆరుకు చేరింది. ఇప్పటివరకు షూటర్లు నాలుగు రజతాలు, ఒక కాంస్య పతకం సాధించారు.హర్యానాకు చెందిన 36 ఏళ్ల సుచికా.. 12 ఏళ్ల వయసులో తనకు ఎదురైన ఈవ్‌టీజింగ్ ఘటనతో పోరాట కళలు నేర్చుకోవడం ప్రారంభించారు. ఆ సంఘటన జరిగిన 24 ఏళ్ల తర్వాత ఆమెకు ఆసియా క్రీడల్లో చారిత్రాత్మక పతకం దక్కింది. అయితే ఈ విజయం ఆమెకు ఆనందాన్ని ఇవ్వకముందే తీవ్ర భావోద్వేగానికి గురిచేసింది.

TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# వెంకీ 'ఆదర్శ కుటుంబం' నుంచి ఫస్ట్ సింగిల్.. డేట్ ఫిక్స్!



విక్టరీ వెంకటేశ్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఆదర్శ కుటుంబం' సినిమా నుంచి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమాలోని మొదటి పాట 'నారాయణమ్మ'ను రేపు(సెప్టెంబర్ 22న) విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తమన్ స్వరాలు సమకూరుస్తున్న ఈ చిత్రంలోని 'నారాయణమ్మ' పాటను రామజోగయ్య శాస్త్రి రాశారు. ఇది ఒక మాస్ అండ్ ఎంటర్‌టైనింగ్ సాంగ్‌గా ఉండబోతోందని చిత్రబృందం తెలిపింది. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ పాట ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై వెంకటేశ్ అభిమానుల్లో, సాధారణ ప్రేక్షకుల్లో భారీ ఆశలు నెలకొని ఉన్నాయి. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెంకటేశ్ సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మరో ఇద్దరు భామలు నివేదా పేతురాజ్, డింపుల్ హయాతి ప్రత్యేక పాత్రల్లో అలరించనున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, 'ఆదర్శ కుటుంబం' చిత్రాన్ని అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# ప్రారంభమైన 'ది ప్యారడైజ్' జాతర.. రికార్డు స్థాయిలో అడ్వాన్స్ బుకింగ్స్!



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న 'ది ప్యారడైజ్' చిత్రంపై నెలకొన్న భారీ అంచనాలకు తగ్గట్టే అడ్వాన్స్ బుకింగ్స్‌కు అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ గురువారం సినిమా విడుదల కానుండగా, నైజాం ప్రాంతంలో ప్రారంభమైన బుకింగ్స్ పోటెత్తాయి. బుకింగ్స్ మొదలైన కొద్ది సమయంలోనే రూ.1 కోటికి పైగా గ్రాస్ వసూలైనట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. గత రాత్రి డిస్ట్రిక్ట్ యాప్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభించగా, ప్రేక్షకుల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చింది. లక్షకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. దీంతో పలు షోలు ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులతో నిండిపోవడం సినిమాపై ఉన్న క్రేజ్‌ను స్పష్టం చేస్తోంది. మిగిలిన ప్రాంతాల్లోనూ పూర్తి స్థాయి అడ్వాన్స్ బుకింగ్స్ త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ స్థాయిలో స్పందన రావడం చూసి చిత్రబృందం హర్షం వ్యక్తం చేస్తోంది. బ్లాక్‌బస్టర్ చిత్రం 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలయికలో వస్తున్న రెండో సినిమా కావడంతో 'ది ప్యారడైజ్'పై మొదటి నుంచి అంచనాలు ఆకాశాన్నంటాయి. ఈసారి కూడా విభిన్నమైన కథాంశంతో, బలమైన యాక్షన్ ఎలిమెంట్స్‌తో శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. నాని గత చిత్రాలకు భిన్నమైన గెటప్‌లో కనిపించనుండటం కూడా అభిమానుల్లో ఆసక్తిని రెట్టింపు చేసింది. ఈ చిత్రంలో నానికి జోడీగా కయాదు లోహర్ నటిస్తుండగా, సీనియర్ నటుడు మోహన్ బాబు ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు.
సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈరోజు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో చిత్ర ప్రీ-రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌లో అభిమానుల కోసం ఓ ప్రత్యేక సర్‌ప్రైజ్ కూడా ప్లాన్ చేసినట్లు చిత్రబృందం ప్రకటించడంతో ఈ కార్యక్రమంపై కూడా ఆసక్తి పెరిగింది. రాఘవ్ జుయల్, తనికెళ్ల భరణి కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ అందించిన సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# పెరుగుతున్న విడాకుల సంస్కృతిపై కాజల్ అగర్వాల్ ఆసక్తికర వ్యాఖ్యలు



దేశంలో విడాకులపై చర్చ పెరుగుతున్న వేళ నటి కాజల్ అగర్వాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మారుతున్న సంబంధాలు, ప్రేమ, పెళ్లిపై నేటి తరం ఆలోచనా విధానంలో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. ఇంటర్నెట్‌లో కనిపించే జీవితాలతో తమ జీవితాలను పోల్చుకోవడం వల్ల దంపతులపై అదనపు ఒత్తిడి పెరుగుతోందని చెప్పారు. సోషల్ మీడియాలో ప్రేమ, పెళ్లి, ఆనందానికి సంబంధించిన ఎన్నో పోస్టులు కనిపిస్తుంటాయి. అయితే అవి ప్రతి ఒక్కరి నిజ జీవితాన్ని ప్రతిబింబించకపోవచ్చు. అందంగా కనిపించే ఫొటోలు, సంతోషకరమైన క్షణాలనే ఎక్కువగా పంచుకోవడంతో.. సంబంధాల్లో సమస్యలు, ఇబ్బందులు బయటకు కనిపించవు. దీంతో ఇతరుల జీవితాలతో తమ జీవితాలను పోల్చుకోవడం మొదలవుతుందని కాజల్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రముఖుల వ్యక్తిగత జీవితాలపై సోషల్ మీడియా నిఘా ఎక్కువగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రతి విషయంపైనా వచ్చే కామెంట్లు, విమర్శలు సంబంధాలపై ఒత్తిడిని పెంచుతున్నాయని తెలిపారు. ఈ ప్రభావం మహిళలపై మరింత ఎక్కువగా ఉంటుందని గతంలోనూ కాజల్ మాట్లాడారు. ప్రేమ సంబంధాల గురించి కాజల్ గతంలోనూ తన అభిప్రాయాలను వెల్లడించారు. జీవితంలో సంతోషం పూర్తిగా ప్రేమ లేదా వివాహ బంధంపైనే ఆధారపడకూడదని ఆమె చెప్పారు. భర్త గౌతమ్ కిచ్లుతో తన అనుబంధం గురించి కూడా పలు సందర్భాల్లో మాట్లాడారు. ప్రస్తుతం విడాకులపై ఆమె చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చకు దారితీశాయి. మారుతున్న అంచనాలు, సోషల్ మీడియా ప్రభావం, ఆధునిక జీవనశైలి.. ఇవన్నీ నేటి సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయని కాజల్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.


# శర్వానంద్ కోసం శ్రీను వైట్ల కొత్త ఫార్ములా?

టాలీవుడ్‌లో తనదైన కామెడీ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న డైరెక్టర్ శ్రీను వైట్ల కొంతకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో శర్వానంద్‌తో చేస్తున్న జార్జ్ క్రిష్‌పై ప్రత్యేకమైన అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈసారి శ్రీను వైట్ల తన రెగ్యులర్ ఫార్ములాకే మరో కొత్త టచ్ ఇచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో డిస్కషన్ జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా యాక్షన్, కామెడీ, హీరోయిజం చుట్టూ తన కథలను నడిపించిన ఆయన.. ఈసారి హీరో క్యారెక్టరైజేషన్‌కు సైంటిఫిక్ బ్యాక్‌డ్రాప్‌ను జోడించినట్లు తెలుస్తోంది.
జార్జ్ క్రిష్‌లో శర్వానంద్ జూనియర్ సైంటిస్ట్‌గా కనిపించబోతున్నాడట. ఈ క్యారెక్టర్ ను కేవలం హీరో చేసే జాబ్ లాగా కాకుండా, కథలోని కీలకమైన అంశంగా డిజైన్ చేసినట్లు సమాచారం. మామూలుగా కమర్షియల్ సినిమాల్లో హీరోలను పోలీస్, గ్యాంగ్‌స్టర్, బిజినెస్‌మ్యాన్, మాస్ లీడర్ వంటి పాత్రల్లో చూడటానికి అలవాటు పడిన ఆడియన్స్ కు జూనియర్ సైంటిస్ట్ క్యారెక్టర్ కొత్త అనుభూతినిచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సైంటిఫిక్ నేపథ్యాన్ని శ్రీను వైట్ల తనదైన ఎంటర్టైనింగ్ ట్రీట్‌మెంట్‌తో మిక్స్ చేస్తే ఎలాంటి సిట్యువేషనల్ కామెడీ పుడుతుందనేది ఆసక్తికరంగా మారిందిఅంతేకాదు.. ఈ సినిమా కోసం శర్వానంద్ సరికొత్త మేకోవర్‌లో కనిపించబోతున్నాడని ఇప్పటికే పలు వార్తలొచ్చాయి. సాధారణంగా మేకోవర్ అనగానే హీరో లుక్ మార్పుగా మాత్రమే చూస్తాం. కానీ జార్జ్ క్రిష్‌లో శర్వానంద్ లుక్ కూడా ఆయన పోషిస్తున్న జూనియర్ సైంటిస్ట్ పాత్ర స్వభావానికి తగ్గట్టుగానే ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. అంటే ఈ సినిమాలో హీరో ఇమేజ్ కంటే క్యారెక్టరైజేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఇక శ్రీను వైట్ల గత సినిమాల్లో కనిపించిన కామెడీ ఎపిసోడ్స్, హీరో క్యారెక్టరైజేషన్, ఎంటర్టైనింగ్ ట్రాక్‌లకు ఈసారి సైంటిఫిక్ సెటప్‌ను జోడించడం ఆసక్తిని పెంచుతోంది. తన ఫార్ములాను పూర్తిగా మార్చకుండా.. అదే ఫార్ములాకు కొత్త ప్రపంచాన్ని సృష్టించారా అనే డిస్కషన్ కూడా మొదలైంది. శర్వానంద్ కోసం శ్రీను వైట్ల ఇలా ఒక కొత్త ఫార్ములాను సిద్ధం చేశారా అనేది సినిమా రిలీజయ్యే వరకు ఆసక్తికరంగా మారనుంది. ప్రస్తుతం ఈ సినిమా తర్వాతి షెడ్యూల్ షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఈ షెడ్యూల్‌లో శర్వానంద్, భాగ్యశ్రీ బోర్సేపై కీలకమైన లవ్ సీన్స్‌ను తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు.



# బాలీవుడ్ నటుడికి అంతర్జాతీయ గుర్తింపు.. అనుపమ్ ఖేర్‌ను సత్కరించిన అమెరికా

ప్రముఖ బాలీవుడ్ నటుడు, విలక్షణ కళాకారుడు అనుపమ్ ఖేర్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో ఆయన చేసిన సేవలను, ఆయన రంగస్థల ప్రదర్శనలను గుర్తిస్తూ అమెరికాలోని ఒహాయో రాష్ట్రం ఆయనను ప్రత్యేక ప్రకటనతో సత్కరించింది. కొలంబస్‌లో ప్రదర్శించిన 'జానే పెహచానే అంజానే' అనే నాటక ప్రదర్శనను కూడా ఈ సందర్భంగా ప్రశంసించారు.
ఈ సంతోషకరమైన విషయాన్ని అనుపమ్ ఖేర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఒహాయో రాష్ట్రం నుంచి అందుకున్న గౌరవ పత్రాన్ని చేతిలో పట్టుకున్న ఫొటోను షేర్ చేస్తూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "ఈ ప్రత్యేక గౌరవాన్ని ఎంతో వినమ్రతతో, గర్వంతో స్వీకరిస్తున్నాను. నాలుగు దశాబ్దాల నా సినీ ప్రయాణాన్ని, మా 'జానే పెహచానే అంజానే' నాటకాన్ని గుర్తించినందుకు ఒహాయో గవర్నర్ మైక్



డీవైన్, లెఫ్టినెంట్ గవర్నర్ జిమ్ ట్రెస్సెల్‌కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. ఈ గౌరవం కేవలం తనకు మాత్రమే కాదని, తనకు గుర్తింపునిచ్చిన భారత సినీ పరిశ్రమకు, తన నాటక బృందానికి కూడా చెందుతుందని అనుపమ్ ఖేర్ తెలిపారు. "స్వదేశానికి ఇంత దూరంలో ఇలాంటి గుర్తింపు లభించడం మనసును కదిలించింది. ఈ మరువలేని గౌరవానికి ఒహాయోకు ధన్యవాదాలు. జై హింద్" అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు.
1984లో మహేశ్ భట్ దర్శకత్వంలో వచ్చిన 'సారాంశ్' చిత్రంతో అనుపమ్ ఖేర్ తన నట ప్రస్థానాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి 'కర్మ', 'తేజాబ్', 'రామ్ లఖన్', 'దిల్', 'హమ్ ఆప్కే హై కౌన్', 'దిల్వాలే దుల్హనియా లేజాయేంగే', 'కుచ్ కుచ్ హోతా హై', 'స్పెషల్ 26', 'ఊంచాయ్' వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలలో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించారు.
ఆయన చివరిగా 'తన్వి ది గ్రేట్' అనే చిత్రంలో కనిపించారు. ఆటిజంతో బాధపడుతున్న ఒక యువతి తన తండ్రి కలను నెరవేర్చడానికి సైన్యంలో చేరాలనుకునే స్ఫూర్తిదాయక కథతో ఈ సినిమా తెరకెక్కింది.